
సామాజిక, రాజకీయ పక్షపత్రిక

10 జూలై 2017
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల




## భారతావనిలో నూతన శకం



# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:27 | సంచిక:16 | 10 జూలై 2017

## ఈ సంచికలో...

- ఓటుబ్యాంకు రాజకీయ నేతలకు ప్రజలే బుద్ధిచెప్పాలి! ... 03
- ప్రపంచ పండగలా యోగా దివస్ ... 04
- శ్యామా ప్రసాద్ ఆశయాలు నెరవేర్చే దిశగా మోదీ పాలన ... 05
- రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలపై కిసాన్ మోర్చా ధర్నా ... 06
- జీఎస్‌టీ: భారతావనిలో నూతన శకం ... 07
- వినియోగదారుడికి మేలు చేసే సంస్కరణ ... 13
- విజయవంతమైన ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన ... 12
- పనికొచ్చే పనులు చేద్దాం ... 16
- గిట్టుబాటు ధరలతోనే రైతుల సమస్యలకు
- శాశ్వత పరిష్కారం ... 17
- శ్యామా ప్రసాద్ స్మరణలో ... 18
- ఏకాత్మ మానవ దర్శనం సరళత! ... 20
- గొప్ప వ్యక్తుల మధ్య పోలికలు ... 21
- విద్యావ్యాప్తికి స్వామి వివేకానంద కృషి ... 22
- అట్టహాసంగా రామ్‌నాథ్ కోవింద్ నామినేషన్ ... 25
- పెరుగుతున్న ప్రజాదరణే మోదీ పనితీరుకు అద్దం ... 27
- డ్రగ్స్ డెన్‌గా హైదరాబాద్ ... 29
- వ్యవసాయంపై కేసీఆర్ కపట ప్రేమ ... 30
- ఎమర్జెన్సీ చరిత్రను కాంగ్రెస్ తొక్కిపెట్టింది ... 31
- గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న టీఆర్ఎస్ ... 33

మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in
janasandeshmag@gmail.com
Phone No :040 24650866

Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.

## సంపాదకీయం

# ఓటుబ్యాంకు రాజకీయ నేతలకు ప్రజలే బుద్ధిచెప్పాలి!

రాజ ధర్మాన్ని అనుసరించి, ప్రజలందరి సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేయడం పాలకుల విధి. మైనారిటీల సంక్షేమం పేరిట పాలకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం కొద్ది మంది మైనారిటీ ప్రముఖుల మెప్పు పొందడానికి జరిపే సంతుష్టీకరణ ప్రయత్నమే ప్రజాస్వామిక వ్యవస్థలో ఓటు బ్యాంకు రాజకీయం.

సంతుష్టీకరణ రాజకీయాలు మైనారిటీ ప్రజలకన్నా ఆ వర్గాలకు చెందిన ఒకరిద్దరు నాయకులకు, వారి కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలను, సంతుష్టీకరణకు పాల్పడిన వారికి రాజకీయ లబ్ధిని సమకూర్చుతాయి. కానీ, మత రాజకీయాలను వెన్నంటే ఉగ్రవాద ముప్పు కూడా ఉంటుందని ప్రపంచం అంతటా రుజువు అవుతోంది.

జమ్మూ కశ్మీర్‌లో షేక్ అబ్దుల్లా, హైదరాబాద్‌లోని ఒవైసీ కుటుంబాల పట్ల మన పాలకులు అనుసరించిన విధాన ఫలితాన్ని అటు జమ్ముకశ్మీర్‌లోయలోను, ఇటు భాగ్యనగరం పాతబస్తీలోను చూస్తూనే ఉన్నాం.

రెండు చోట్లా నాయకుల అభివృద్ధి ఆకాశాన్ని అంటుతుండగా సాధారణ ముస్లిం ప్రజల సౌభాగ్యం పాతాళంలో పడి ఉంది. ఫలితంగా సమాజ శాంతికి, సహజీవనానికి హాని కలిగించే అసాంఘిక, అరాచక శక్తులకు ముడిసరుకుగా యువశక్తి పుష్కలంగా లభిస్తోంది. స్వార్థ రాజకీయ జీవుల ద్వంద్వ వైఖరి వల్ల కశ్మీర్‌లోయలో ఉగ్రవాద రావణ కాష్టం రగులుతూనే ఉంది. దేశంలో జరిగిన పలు ఉగ్రదాడుల మూలాలు పాతబస్తీలో తేలుతున్నాయి.

చమురు ప్రయోజనాల కోసం గల్ఫ్ ప్రాంతంలోను, రష్యా, చైనాల మీద పైచేయి సాధించడానికి పాకిస్థాన్‌లోను మత రాజకీయాలకు ఊతమిచ్చిన అమెరికాకు బిన్‌లాడెన్ దెబ్బతో ఇస్లామిక్ ఉగ్రవాద ముప్పు తెలిసొచ్చింది. లాడెన్ దెబ్బ నుండి తేరుకోక ముందే అమెరికాను, ప్రంచాన్ని వణికిస్తున్న ఐసిస్ ఉగ్రభూతం అగ్రరాజ్యంతో పాటు పలు పశ్చిమ దేశాలను కలవరపెడుతున్నది.

మతరాజకీయ భూతాలకు ధూపం వేసిన పాపానికి ఉత్పన్నమైన దుష్ఫలితాల నుండి అగ్రదేశాలు సైతం పాఠాలు నేర్చుకుని తమ తప్పిదాలను దిద్దుకుంటున్నాయి. పాక్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో తిష్టవేసుకుని, పాకిస్థాన్ అండతో కశ్మీర్‌లో హింసాగ్నికి ఆజ్యం పోస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్ అధినేత సయ్యద్ సలాహుద్దీన్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా గుర్తించడం, పాకిస్థాన్‌కు ఆర్థిక సాయం నిలిపివేస్తామనే హెచ్చరిక వగైరాలు ఈ దిద్దుబాటు చర్యల్లో భాగాలే.

అగ్రరాజ్యాధినేతలకు కనువిప్పు కలిగినా మన రాజకీయ నేతలకు జ్ఞానోదయమైనట్లు లేదు. కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల హక్కుల గురించి కాంగ్రెస్, కమ్యూనిస్టు తదితర రాజకీయ పక్షాల నేతలు మొసలి కన్నీరు కార్చడం, రాజ్యాంగ విరుద్ధమని, న్యాయస్థానాలు తేల్చి చెప్పినా మజ్లిస్ మెప్పుకోరి, తెలంగాణలో మతరిజర్వేషన్లకోసం పోరాడతామని, కొందరు బీరాలు పలకడం ఓటు బ్యాంకు రాజకీయాల ముప్పు నుండి పాఠాలు నేర్వలేదనడానికి నిదర్శనం.

దేశ ప్రయోజనాలకు, జాతి సమగ్రతకు ముప్పు తెచ్చే ఓటుబ్యాంకు రాజకీయాలను వొదిలించుకోలేని రాజకీయ పార్టీలను, నేతలను ప్రజలే వొదిలించుకోవాలి. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఎన్నికలోను ఓటు బ్యాంకు రాజకీయ నేతలను ఓడించి, ప్రజలే వారికి బుద్ధిచెప్పాలి!

వర్తమానం

# ప్రపంచ పండగలా యోగా దివస్

• జనసందేశ్ ప్రతినిధి

**భారతీయ ప్రాచీన యోగ విశిష్టత విశ్వమంతటా మార్మోగిపోతోంది. మూడో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జూన్ 21న ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంతో పాటు పెరూ, చైనా, యూకే, బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటు ప్రపంచ దేశాల్లో ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా, వర్ణ వ్యత్యాసం లేకుండా యావత్ ప్రజానీకం యోగాసనాలతో సందడి చేశారు. లండన్, ఢాకా తదితర నగరాల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ వీడియో సందేశాలను ప్రదర్శించారు.**

## ఖర్చులేని ఆరోగ్య బీమా యోగా: మోదీ



యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ప్రపంచ ప్రజలకు పిలుపునిచ్చారు. పైసా ఖర్చు లేని ఆరోగ్య బీమా యోగా అని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న లక్నోలో నిర్వహించిన వేడుకలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 50వేల మందికి పైగా యోగా సాధన చేశారు. మోదీ మాట్లాడుతూ యోగ సాధనతో ఆరోగ్యవంతమైన దేహం, మనస్సు, తెలివిని సాధించవచ్చుని, ఆరోగ్య బీమాతో సమానమైన శక్తి యోగాకు ఉందని చెప్పారు. “ఇవాళ యోగా... సామాన్యుల జీవితంలో భాగమయిపోయింది. మన భాష, సంప్రదాయాలు, సంస్కృతి తెలియని దేశాలు చాలా ఉన్నాయి. కానీ యోగా కారణంగా మొత్తం ప్రపంచమంతా మనతో అనుసంధానమవుతోంది” అని చెప్పారు. గత మూడేళ్లలో యోగా సంస్థలు ఎక్కువగా ఏర్పాటయ్యాయని, అన్ని దేశాల్లోనూ యోగా శిక్షకులకు డిమాండ్ పెరిగిందని తెలిపారు. “యోగా ద్వారా కొత్త ఉద్యోగ విపణి పుడుతోంది. ఈ విపణిలో భారత ప్రజలకు అగ్ర ప్రాధాన్యం ఉంటుంది” అని తెలిపారు. “మానవ సంస్కృతి వారసత్వంగా యోగాను ప్రకటించడానికి యునెస్కో అంగీకరించింది.” అని అన్నారు. ఆరోగ్యంగా ఉండడం కన్నా శ్రేయస్సు ముఖ్యమైన అంశమని, శ్రేయస్సుకు యోగా సులువైన మార్గమని మోదీ చెప్పారు. దైనందిన జీవితంలో ఉప్పునకు ఎంత ప్రాధాన్యముందో యోగాకు అంతే ప్రాధాన్యం ఉందన్నారు. మోదీ ప్రసంగిస్తున్నంతసేపూ కార్యక్రమ ప్రాంగణమంతా మోదీ..మోదీ... అనే నినాదాలతో మార్మోగింది. తెలుపు రంగు టీషర్టు, వదులుగా ఉండే ట్రౌజర్లు ధరించి మోదీ ఆసనాలు వేశారు. ఆయనతోపాటు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ రాంనాయక్ ఆసనాలు వేశారు. పలువురు విదేశీయులూ ఆసనాలు వేశారు. యోగా దినోత్సవంలో పాల్గొన్న వారందరికీ ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

## అహ్మదాబాద్‌లో సరికొత్త రికార్డు




యోగా దినోత్సవం నిర్వహణలో అహ్మదాబాద్ నగరం సరికొత్త రికార్డు నమోదు చేసింది. బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానిల సమక్షంలో యోగా గురు రాందేవ్ బాబా నేతృత్వంలో నగరంలోని జీఎండీసీ ప్రాంగణానికి మూడు లక్షల మంది యోగ సాధకులు తరలివచ్చి ఆసనాలు వేశారు.

## యోగాతో క్రమశిక్షణ



యోగా క్రమశిక్షణకు మారుపేరు అని కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. మనస్సును స్థిరంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో యోగాను పాఠ్యాంశంగా చేర్చాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు చేస్తే మంచి ఆరోగ్యంగా ఉంటారని తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. భారతీయ సంస్కృతిని ప్రపంచానికి అందిస్తున్న యోగా మనకు ఒక వరం వంటిదని అన్నారు. దీనిని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేస్తున్నారని కొనియాడారు. జూన్ 21న హైదరాబాద్ సంజీవయ్య పార్క్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కేంద్రమంత్రి దత్తాత్రేయతో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి, బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు సహా పెద్ద ఎత్తున కార్యకర్తలు యోగసనాలు చేశారు.



మనం చేస్తున్నది పేదరికంపై పోరాటం. వారి లోపల దాగున్న ప్రతిభను జాగృతంచేసి విజయం సాధిద్దాం.




# శ్యామా ప్రసాద్ ఆశయాలు నెరవేర్చే దిశగా మోదీ పాలన

దేశ సమగ్రత కోసం బలిదానమైన డా॥ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు నెరవేర్చే దిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం పని చేస్తుందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ స్పష్టం చేశారు. జూన్ 23న జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామాప్రసాద్ ముఖర్జీ సంస్మరణ దినోత్సవాన్ని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సంకుచిత రాజకీయాల వల్లనే కశ్మీర్ నేటికి రావణకాష్టంగా రగులుతుందని మండిపడ్డారు. ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు... రెండు విధానాలు... రెండు జెండాలు... ఇద్దరు ప్రధానమంత్రుల విధానం చెల్లదని పేర్కొంటూ... కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని ప్రకటించి మహోద్యమానికి శ్రీకారం చుట్టిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ మహోన్నత నాయకులని కొనియాడారు. ఓట్లు, సీట్లు, ఎన్నికలే పరమావధిగా రాజకీయాలు ఉండొద్దని.. ప్రతి ఒక్కరిలో జాతీయభావం ఉండాలని శ్యామా ప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని తెలిపారు.

గత ప్రభుత్వాలు కుంభకోణాలు, అవినీతిలో కూరుకుపోయాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో అవినీతిరహిత పాలన అందిస్తుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేని దుస్థితిలో ఉన్నాయని విమర్శించారు. దేశ సమగ్రత విషయంలో రాజీ లేకుండా ముందుకు సాగుతున్న తరుణంలో కాంగ్రెస్, వామపక్ష పార్టీలు చౌకబారు రాజకీయాలకు పాల్పడు తున్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ సంకుచిత రాజకీయాల వల్లే కశ్మీర్ సమస్యతో పాటు నిరుద్యోగం, పేదరికం తదితర ఎన్నో సమస్యలతో దేశం సతమతమవుతోందని విమర్శించారు. కులం, మతం, ప్రాంతాల వారీగా విభజించి కాంగ్రెస్ పరిపాలన కొనసాగించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అసలు రంగును గుర్తించిన ప్రజలు తగిన బుద్ధి చెబుతున్నా ఆ పార్టీ నేతల్లో మాత్రం మార్పు రావడం లేదని మండిపడ్డారు.

రిటైర్డ్ డీజీపీ దినేశ్ రెడ్డి, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యేలు బద్దం బాల్‌రెడ్డి, కాట్రగడ్డ ప్రసూన, జాతీయ బాల కార్మిక సలహా మండలి వైస్ ఛైర్మన్ బి.వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, కార్యదర్శి ఎస్.కుమార్, వి.సుధాకర్‌శర్మ, బల్దియా మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, జీహెచ్ఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్ జి.శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.




అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జూన్ 25న బీజేవైఎం ఆధ్వర్యంలో యోగాసనాలు చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, బీజేవైఎం జాతీయ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, యువమోర్చా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై కిసాన్ మోర్చా ధర్నా

కేసీఆర్ అసమర్థ పాలనతో రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని, కేంద్రం అందిస్తున్న సహాయ సహకారాలను టీఆర్ఎస్ ప్రభుత్వం అందిపుచ్చుకోవడం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్‌లోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు కిసాన్ మోర్చా నిర్వహించిన భారీ ధర్నాలో లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన'ను రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. 54 లక్షల మంది రైతులలో 10 శాతం మంది రైతులు కూడా ఫసల్ బీమా యోజనలోకి రాక పోవడంతో వారికి తీవ్ర నష్టం జరిగిందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం 40 శాతం మేరకు పంటలను విధిగా పంటల బీమా పథకంలో చేర్పించాలని లక్ష్యం విధించి నప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని దుయ్యబట్టారు.

బిజెపి పాలిత రాష్ట్రాలు రైతులకు ఒకే విడత రుణమాఫీ చేసిందని, టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం నాలుగు విడతలుగా రుణమాఫీ చేయడం, అది సక్రమంగా అమలు చేయక పోవడం వల్ల రైతుల ఖాతాల్లో వడ్డీ భారం అలాగే ఉందని అన్నారు. ప్రభుత్వం 17 వేల కోట్ల రుణమాఫీ చేశామంటున్నా.. ఆలస్యం కావడం వల్ల రూ.42 వేల కోట్లు అప్పుగా మారిందని అన్నారు. పూర్తి రుణమాఫీ కాకపోవడం వల్ల బ్యాంకులు తిరిగి రుణాలు ఇవ్వడం లేదని, దీనికి ముఖ్యమంత్రిది బాధ్యత కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల మంది కౌలు రైతులు ఉన్నప్పటికీ వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంలో, రుణాలు ఇప్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.

నకిలీ విత్తనాలు వరదలా పారుతున్నాయని మండిపడ్డారు. మూడు సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో లక్షలాది మంది రైతులు నకిలీ విత్తనాల వల్ల తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారని అన్నారు. ఈ మధ్యకాలంలో పోలీసులు విత్తన సంస్థలపై దాడులు నిర్వహిస్తే పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు బయటపడ్డాయని, గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఏం చేసిందని, ఇందులో ఏం మతలబు ఉందని డా॥ లక్ష్మణ్ ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో గోదాములు నిర్మించడానికి, ఈనాం మార్కెట్‌లు ఏర్పాటుకు, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి విరివిగా ఆర్థిక సహాయం అందించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల అవి నత్తనడక నడుస్తున్నాయన్నారు. దీనికి టీఆర్ఎస్ ప్రభుత్వం జవాబు చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక చర్యలు తీసుకుంటున్నారని, వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. సిఎం క్యాంపు కార్యాలయం దగ్గర రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడని, జయంశంకర్ జిల్లా బయ్యక్‌పేటలో శ్యామల రాజు అనే రైతు పురుగుల మందు తాగి చనిపోయాడని, ఈ మూడు సంవత్సరాలలో సుమారు 3 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. ఈ ప్రభుత్వానికి రైతుల ప్రాణాలంటే లెక్కలేదని, రైతులు ఉద్యమాలు చేస్తే చేతులకు బేడీలు వేస్తున్నారని నిప్పులు చెరిగారు. 'ఏరు దాటేవరకు ఓడ మల్లయ్య – ఏరు దాటిన తర్వాత బోడి మల్లయ్య' అనే చందంగా ఈ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, అవినీతి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా బిజెపి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్. రాంచందర్ రావు, శాసనసభాపక్ష ఉప నాయకుడు చింతల రామచంద్రా రెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడ పేరాల శేఖర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు బద్దం బాల్ రెడ్డి, యెండల లక్ష్మీనారాయణ, పుష్పలీల, నందీశ్వర్ గౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, జి. ప్రేమేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూధన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సుగుణాకర్ రావు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు రఘునందన్ రావు, డా॥ ఎస్.ప్రకాష్ రెడ్డి, పాపయ్య గౌడ్, నర్సింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి





ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. – దీన్‌దయాళ్జీ




# భారతావనిలో నూతన శకం

ముఖచిత్ర కథనం

• భువన



జూలై 1, 2017... భారతావనిలో సరికొత్త సూర్యోదయం. స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన శుభదినం. భారత ప్రజాస్వామ్యానికి గుండెకాయ లాంటి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని నరేంద్రమోదీలు ఢంకా మోగించి కొత్త వ్యవస్థకు ద్వారాలు తెరిచిన పండుగ రోజు. ఎన్నో అవరోధాలు, మరెన్నో ప్రతిబంధకాలు అధిగమించి పట్టాలెక్కిన వస్తు సేవల పన్నుతో నూతన భారత నిర్మాణం దిశగా గొప్ప ముందడుగు పడింది. వివిధ రకాల పన్నుల తలనొప్పులకు తెరదించుతూ 'ఒకే దేశం ఒకే పన్ను' నినాదంతో ముందుకొచ్చిన జీఎస్‌టీ అన్ని వర్గాలకూ మేలు చేయనుంది. అటు పన్ను ఎగవేతదారులకు మార్గం మూసుకుపోయింది. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తీసుకొచ్చిన ఈ నూతన పన్ను విధానం అంతమ లక్ష్యం వినియోగదారుల సంక్షేమమే. దేశ మార్కెట్టును ఏకీకృతం చేసేలా ఒకే పన్ను శాతం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాదు... వ్యాపారులకు వేధింపులూ తప్పనున్నాయి. 29 రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి.. అన్ని పార్టీలను ఒప్పించి.. జీఎస్‌టీని అమల్లోకి తీసుకురావడం అంత సులువైనదేమీ కాదు. కానీ నరేంద్ర మోదీ ప్రభుత్వం సంకల్ప సిద్ధితో దీనిని సాధించింది. రాజకీయ యుక్తిని ప్రదర్శించి భాగస్వామ్య పార్టీలనే కాదు.. ప్రత్యర్థులతో సైతం సై అనిపించింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించి జీఎస్‌టీ కలను సాకారం చేసిన ప్రధానమంత్రిని యావత్ భారతీయులే కాదు.. ప్రపంచ దేశాల అధినేతలూ సాహో నరేంద్రమోదీ అంటున్నారు.



దేశ ఆర్థిక చరిత్రను కీలక మలుపు తిప్పగల పరిణామం జీఎస్‌టీ. వినియోగదారుడికే అంతిమ లాభం బదిలీ కావాలన్న బృహత్ లక్ష్యంతో ప్రారంభమైన వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) దేశ ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చివేయగలిగేంత శక్తిమంతమైనదనడంలో సందేహం లేదు. ఇటీవలి వరకు వస్తూత్పత్తి రాష్ట్రాలకు ఎక్సైజ్, అమ్మకం పన్నుల రూపంలో మేలు కలిగించే విధంగా దేశంలో పన్నుల తీరు సాగింది. జీఎస్‌టీ రాకతో వినియోగదారులు ప్రధానంగా ఉన్న రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరనుంది. దేశ భవిష్యత్తును మార్చగల గుణాత్మక ఆర్థిక పరివర్తన ఇది! మద్యాన్ని మినహాయించి అన్ని వస్తువులకూ జీఎస్‌టీని వర్తింపజేయనున్నారు. పెట్రోలు, డీజిలు, ముడిచమురు, టర్బైన్ చమురు, సహజ వాయువు వంటి వాటిపై జీఎస్‌టీ మండలి నిర్దేశించబోయే తేదీ నుంచి వస్తు సేవల పన్ను విధించనున్నారు. కేంద్ర ఎక్సైజ్ సుంకం, సేవా, విలాస, వినోద, ఆక్ట్రాయ్- ప్రవేశ పన్నులు, కొనుగోలు, లాటరీలు, బెట్టింగులు, గ్యాంబ్లింగ్, ప్రకటనలపై పన్నులు వంటి ఎన్నో సంక్లిష్ట పరోక్ష పన్నులతో కొనసాగిన గందరగోళ వ్యవస్థ జీఎస్‌టీ ఆగమనంతో ఒక్కపెట్టున రద్దయింది. పన్నుల వ్యవస్థను అత్యంత సరళంగా మార్చడంతో పాటు, సామాన్యులకు లబ్ధి చేకూర్చే మహదాశయంతో ప్రారంభమైన జీఎస్‌టీ అత్యంత కీలక ఆర్థిక సంస్కరణ. దీనివల్ల పన్నుల పరిధి పెరగడంతో పాటు, అక్రమాలకు తావులేని పారదర్శక వ్యవస్థకు అంకురార్పణ జరుగుతుంది.

వివిధ దశల్లో జతపడే అదనపు విలువపై పన్ను చెల్లింపు ప్రాతిపదికన జీఎస్‌టీకి రూపకల్పన జరిగింది. వస్తు, సేవలపై నిర్దిష్ట పన్ను ఖరారు చేసే ఏకీకృత పన్నుల వ్యవస్థ ఇప్పుడు అమలులోకి వచ్చింది. రాష్ట్రాల్లో జరిగే అంతర్గత వాణిజ్యంతో పోలిస్తే వివిధ రాష్ట్రాల మధ్య వ్యాపార లావాదేవీలకు గాను ఏడు శాతం నుంచి ఎనిమిది శాతం వరకు అదనపు ఖర్చు అవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇంతకాలం ఈ భారాన్ని వినియోగదారులే మోశారు. మరోవంక రాష్ట్రాల మధ్య చెక్‌పోస్టులు దాటుకుని వెళ్ళే ట్రక్కులకు ఆయా ప్రాంతాల్లో తనిఖీల పేరిట బోలెడంత రవాణా సమయం వృథా అవుతోంది. అమెరికాలో సగటున 800 కిలోమీటర్ల దూరం సరకులు తీసుకువెళ్ళే ట్రక్కు ఒక రోజులో ప్రయాణిస్తుంటే, భారత్‌లో ఆ సగటు 280

## గుడ్ అండ్ సింపుల్ టాక్స్



"దేశంలో కొత్తగా తీసుకొచ్చిన పన్ను విధానం చట్టంలో గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ అని పేర్కొన్నా దాని స్ఫూర్తి ప్రకారం అది గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్. జీఎస్‌టీ అంటే సరళతర వాణిజ్యం మాత్రమే కాదు.. వాణిజ్యాన్ని నిర్వహించే మార్గం. కొత్త పన్ను విధానంతో చిన్న వ్యాపారులకు వేధింపులు తప్పుతాయి. తమకు సిద్ధించే ప్రయోజనాలను వ్యాపారవేత్తలు సమాజంలోని అణగారిన వర్గాలకు బదిలీ చేయాలి. అందరికీ సాంకేతిక పరిజ్ఞానం తెలిసి ఉండకపోవచ్చున్నది వాస్తవమే. ప్రారంభంలో కొన్ని సంకోచాలుండొచ్చు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవడానికి యువతరం సహకరిస్తుంది. ఈ విషయంలో వదంతులు మానాలి. కొత్త కళ్లజోడును ధరించేటప్పుడు కళ్లు కూడా వాటికి ఒకటి రెండు రోజులు అలవాటు పడాల్సి ఉంటుంది. జీఎస్‌టీ విధానం విజయవంతం కావడానికి అందరూ ప్రయత్నించాలి. దేశంలో వ్యాపార నిర్వహణ ఒక తీరుగా లేదు. ఈ తీరుకు జీఎస్‌టీ ముగింపు పలికే ప్రేరకం. వెనకబడిన రాష్ట్రాలు అభివృద్ధి పథంలో చేరడానికి సహకరిస్తుంది. 'ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్' సాధనకు ఉపకరిస్తుంది. నిజాయితీతో కూడిన పద్ధతులు అవలంబించేందుకు ప్రేరణగా ఉంటుంది. పన్ను ఎగవేతదారులు, నల్లధనం దాచుకునేవారి భరతం పడుతుంది. డిజిటల్ జాడ కారణంగా పన్ను వసూళ్లలో లొసుగులు తొలగిపోతాయి. అందువల్ల జీఎస్‌టీ చిన్న వ్యాపారులకు గొప్ప వరం.

"భారత్‌ను ఏకతాటిపైకి తీసుకురావడానికి సర్దార్ పటేల్ ఎనలేని కృషి చేశారు. సంస్థానాలన్నీ భారత్‌లో కలవడానికి ఆయన కృషి చేసి ఉండకపోతే దేశం ఇవాళ ఏ విధంగా ఉండేదో వూహించుకోండి. అదే విధంగా దేశంలోని అన్ని మార్కెట్ల ఏకీకరణకు జీఎస్‌టీ ప్రధాన పాత్ర పోషిస్తుంది. దాదాపు 500 పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. ఇప్పుడున్నది ఒకే దేశం-ఒకే పన్ను.

"ప్రపంచంలో అర్థం చేసుకోవడానికి బాగా కష్టపడాల్సి వచ్చే అంశం ఆదాయపు పన్ను అని ఐన్‌స్టీన్ ఒక సారి అన్నారు. మన దేశంలో ఇన్ని పన్నులు చూసి ఉంటే ఆయన ఏమనేవారో? జీఎస్‌టీ ఆర్థిక సంస్కరణ కన్నా ఎక్కువ. అది సామాజిక సంస్కరణ. విస్తృత చర్చలు, సమాలోచనల తర్వాత రాజ్యాంగాన్ని రచించినట్లుగానే జీఎస్‌టీని కూడా రాష్ట్రాలు, కేంద్రంలోని భాగస్వాములందరితోనూ విస్తృతంగా చర్చించిన తర్వాతే రూపొందించాం. జీఎస్‌టీ రూపకల్పనకు దేశంలోని గొప్ప మేధావులందరూ కలిసివచ్చారు. కొత్త పన్ను విధానం సహకార సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనం. అద్భుతమైన కృషి చేసిన జీఎస్‌టీ మండలికి అభినందనలు. జీఎస్‌టీ మండలి 18 సమావేశాలు నిర్వహించింది. భగవద్గీతలో కూడా 18 అధ్యాయాలున్నాయి. 1947 ఆగస్టు అర్ధరాత్రి భారత్ స్వాతంత్ర్యం సాధించినప్పుడు పార్లమెంట్ సెంట్రల్ హాల్ సాక్షిగా నిలిచింది. రాజ్యాంగాన్ని సెంట్రల్‌హాల్‌లోనే ఆమోదించారు. జీఎస్‌టీ ప్రారంభానికి సెంట్రల్‌హాల్‌ను మించిన చోటు మరొకటి లేదు."

**-నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

# సరికొత్త ప్రయాణం మొదలు

"జీఎస్‌టీ ద్వారా భారత్ సరికొత్త ప్రయాణం మొదలుపెడుతోంది. ఇంతవరకు దేశం ఆర్థికంగా విభజితమై ఉండేది. ఇప్పుడు ఒకే చట్టం, ఒకే పన్ను, ఒకే దేశంగా ముందుకెళ్లబోతున్నాం. కేంద్రం, రాష్ట్రాలు సహకార పూర్వకంగా ఒకే లక్ష్యం కోసం కలిసి పనిచేసి కొత్త గమ్యం చేరుకుంటున్నాం. రాజ్యాంగ సవరణ దగ్గరి నుంచి జీఎస్‌టీ కౌన్సిల్ ఏర్పాటు వరకు అన్ని దశల్లో అందరూ ఏకగ్రీవంగా ఒక గొంతుతో పనిచేశారు. దేశ విస్తృత ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేయలగరని నిరూపించారు. జీఎస్‌టీ చట్టం రూపొందించేటప్పుడు కేంద్ర, రాష్ట్రాల్లో ఎవ్వరూ తమ సార్వభౌమాధికారాన్ని కోల్పోలేదు. ప్రపంచం మందగమనం, ఏకాకితనంతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు మనం సమ్మిళితం, పారదర్శకత, ధైర్యంతో ముందడుగు వేయగలమని నిరూపించాం. విభిన్న పార్టీలవారు ఉన్నా ప్రతి నిర్ణయం ఏకగ్రీవంగా జరిగింది. పేదలపై ఎక్కువ భారం పడకూడదు, కేంద్ర, రాష్ట్రాలకు ఆదాయం నష్టం జరగకూడదన్న సిద్ధాంతం ఆధారంగా పన్ను నిర్ధారణ జరిగింది. పన్నుపై పన్ను ఉండదు. రాష్ట్రాలు, కేంద్రాలకు వచ్చే అదనపు ఆదాయం ద్వారా పేదలకు సేవచేయడానికి అవకాశం దక్కుతుంది. ఇందుకు కృషి చేసిన మంత్రులు, అధికారులకు ధన్యవాదాలు"

**–అరుణ్ జైట్లీ, కేంద్రమంత్రి**


కిలోమీటర్లకు మించడం లేదు. జీఎస్‌టీతో ఆక్ట్రాయ్ చెక్‌పోస్టులు రద్దయి రాష్ట్రాల మధ్య వస్తు సరఫరా సులభతరం కానుంది. దానివల్ల వాణిజ్య పరిమాణం పెరగడంతోపాటు, ఉత్పాదకత సైతం ఇనుమడిస్తుంది.

మోదీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం అడ్డంకులు లేకుండా అమలై, పారిశ్రామికంగా దేశం పురోగమించాలంటే సంక్లిష్టతలకు తావులేని పన్నుల వ్యవస్థ అవసరం. ప్రపంచ స్థాయి వాణిజ్య సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలన్నా అంతర్జాతీయ ప్రమాణాలతో విలసిల్లే ప్రామాణిక పన్నుల విధానం కావాల్సిందే! దేశ జీడీపీలో ప్రస్తుతం పన్నుల వాటా కేవలం 18 శాతం మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ వాటా సగటున 30 శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా మొన్నటివరకు పన్నుల పరిధిలో లేని ఎన్నో వ్యాపారాలు ఇకపై జీఎస్‌టీ ఛత్రం కిందకు వస్తాయి. దానివల్ల ప్రభుత్వానికి రాబడి పెరుగుతుంది. దేశంలో విరివిగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు, ప్రభుత్వ రంగంలో మౌలిక సౌకర్యాలపై పెట్టుబడులకు ఈ రాబడి బ్రహ్మాండంగా అక్కరకొస్తుంది. సహకార సమాఖ్య ఆదర్శానికి వస్తు సేవల పన్ను తిరుగులేని ప్రతీకగా నిలుస్తోంది. ఎన్నో రాజకీయ పార్టీలు, విభిన్న సిద్ధాంతాలు, సామాజిక వ్యవస్థలతో అలరారుతున్న భారత్‌లోని జమ్మూకశ్మీర్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఒక్కతాటిపైకి వచ్చి జీఎస్‌టీకి ఆమోదం తెలపడమే సిసలైన సహకార స్ఫూర్తికి నిదర్శనం! కేంద్ర ఆర్థిక మంత్రితోపాటు, రాష్ట్రాల మంత్రులూ ప్రాతినిధ్యం వహించే జీఎస్‌టీ మండలి నాలుగింట మూడొంతుల మెజారిటీతో తుది నిర్ణయాలు వెలువరిస్తుంది. ఓటు విలువ ప్రాతిపదికన మండలిలో కేంద్రం మూడింట ఒకవంతుకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, రాష్ట్రాలు మూడింట రెండొంతులతో కీలకంగా వ్యవహరించనున్నాయి. జీఎస్‌టీ రేట్లలో అవసరానుగుణంగా మార్పులు చేస్తూ తుది నిర్ణయం వెలువరించే అధికారం మండలిదే. 0, 5, 12, 18, 28 శ్లాబుల వారీగా వివిధ వస్తు సేవలకు జీఎస్‌టీని వర్తింపజేస్తున్నారు. ఎంపిక చేసిన కొన్ని వస్తువులపై తాత్కాలిక ప్రాతిపదికన 28 శాతం శ్లాబుకు అదనంగా సుంకాన్ని సైతం వసూలు చేస్తారు. మొత్తంగా 20 లక్షల రూపాయల లోపు వార్షిక టర్నోవరు ఉన్న వ్యాపారాలను జీఎస్‌టీ పరిధి నుంచి మినహాయించారు. ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాల్లో 10 లక్షల రూపాయల లోపు వ్యాపారాలకు జీఎస్‌టీ వర్తించదు. దేశవ్యాప్తంగా వస్తు సేవల పన్ను అమలుకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని, సెక్షన్-25 ప్రకారం 2013



"జీఎస్‌టీ ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. అయితే వాటి పరిష్కారానికి తగిన యంత్రాంగం ఉంది. జీఎస్టీ వల్ల స్థిరాస్తి రంగంలో కలిగే ప్రయోజనాలను లబ్ధిదారులకు బదలాయించాలి."

**–ఎం.వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి**



"జీఎస్టీతో నల్లధనం నిర్మూలనకు మార్గం ఏర్పడింది. ఇన్‌స్పెక్టర్ రాజ్‌గా వ్యవహరించే అధికారుల అనవసర తనిఖీలకు అడ్డుకట్టపడుతుంది. మొదట్లో కొన్ని ఇబ్బందులున్నా అవన్నీ రెండుమూడు నెలల్లో సర్దుకుంటాయి."

**–నితిన్ గడ్కరీ, కేంద్రమంత్రి**




⇨ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జీఎస్‌టీ విధానం అమల్లోకి వచ్చింది. జమ్మూకశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీ జీఎస్‌టీ బిల్లును ఆమోదించలేదు. అందువల్ల ప్రస్తుతానికి ఆ రాష్ట్రంలో నూతన పన్ను విధానం అమలు కాదు.

⇨ పూర్తిగా కంప్యూటరీకరణతో జీఎస్‌టీని అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ ఫైలింగ్... ఇలా అన్ని పనులు కంప్యూటర్ల ద్వారానే జరుగుతాయి. అందుకు భారీ ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరం అవుతుంది. జీఎస్‌టీ నెట్‌వర్క్ పేరుతో ప్రభుత్వం లాభాపేక్ష లేని సంస్థను ఏర్పాటు చేసింది.

⇨ ద్వంద్వ జీఎస్‌టీ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. కేంద్ర జీఎస్‌టీని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర జీఎస్‌టీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తాయి. సమీకృత జీఎస్‌టీని కేంద్ర ప్రభుత్వమే అమలు చేస్తుంది. ఒక వస్తువు లేదా సేవ అందించే ప్రదేశం, దాని వినియోగదారుడి ప్రదేశం ఒకే రాష్ట్రంలో ఉంటే దానిపై రాష్ట్ర జీఎస్‌టీ వర్తిస్తుంది.

⇨ ప్రతి దశలోనూ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ సదుపాయం లభిస్తుంది. దీనివల్ల వినియోగదారులపై భారం తగ్గుతుంది. పన్నుపై పన్ను లేకపోవడంతో ధరలు తగ్గే అవకాశం ఉంది. పన్నుల పరిధి విస్తృతం అవుతుంది. ప్రభుత్వానికి పన్ను ఆదాయం పెరిగే వీలుంది. వ్యాపారాభివృద్ధి, అధికంగా పన్ను వసూలు, పారదర్శకత, వ్యాపారానుకూలత, పెట్టుబడుల్లో వృద్ధి.. వంటి ప్రయోజనాలు ఉంటాయి.

⇨ వ్యాపార లావాదేవీల నమోదు, వాటిపై పన్ను చెల్లింపు, రిటర్న్‌లు దాఖలు సులభతరం అవుతాయి. పన్నుల్లో ఏకరూపత పెద్ద సౌకర్యం. లావాదేవీల వ్యయం తగ్గుతుంది. అధికారుల విచక్షణతో ప్రమేయం లేకుండా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందవచ్చు. రాష్ట్రాల మధ్య చెక్‌పోస్టులు ఉండవు. దీనివల్ల సమయం, ఇంధనం ఆదా అవుతాయి. లంచాల బెడద చాలావరకూ తొలగిపోతుంది.

⇨ ప్రస్తుత ఏర్పాటు ప్రకారం జీఎస్‌టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే దాన్ని వచ్చే అయిదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. ఆదాయ నష్టాన్ని భర్తీ చేయటానికి 2015-16 ఆర్థిక సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకుంటారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఒక రాష్ట్రానికి వచ్చిన పన్ను ఆదాయానికి (మద్యం, పెట్రోలియం ఉత్పత్తులు మినహా) 14 శాతం వృద్ధిని పరిగణనలోకి తీసుకొని ఆదాయంలో హెచ్చుతగ్గులను లెక్కిస్తారు. దీంతో పోల్చినప్పుడు జీఎస్‌టీ ద్వారా రాష్ట్రానికి సమకూరిన పన్ను రాబడి తక్కువగా ఉంటే, దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది.

⇨ జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్‌టీ రేట్లను నోటిఫై చేస్తాయి. ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలనుకున్నా, పెంచాలనుకున్నా.. అది జీఎస్‌టీ కౌన్సిల్‌కే సాధ్యం. జీఎస్టీ మండలికి కేంద్ర ఆర్థిక మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. సమావేశానికి సగం మంది సభ్యులు హాజరైతే 'కోరం' ఉన్నట్లు అవుతుంది. హాజరైన సభ్యుల్లో నాలుగింట మూడొంతుల మంది ఆమోదిస్తేనే ఏ నిర్ణయం అయినా కార్యరూపంలోకి వస్తుంది. పన్ను రేట్ల నిర్ణయం, సవరణ, తొలగింపు, పెంపు- తగ్గింపు.. ప్రతి విషయంలోనూ తుది నిర్ణయాధికారం జీఎస్టీ మండలిదే.

⇨ కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించారు. పాన్ మసాలా, కొన్ని రకాలైన శీతల పానీయాలు, పొగాకు- పొగాకు ఉత్పత్తులపై సెస్సులు ఉన్నాయి. ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్‌టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు.

⇨ రూ.20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్న వారంతా జీఎస్‌టీ పరిధిలోకి వస్తారు. ఒక రాష్ట్రంలో జరిగే వ్యాపార లావాదేవీలపై కేంద్ర జీఎస్‌టీ, రాష్ట్ర జీఎస్‌టీ చెల్లించాల్సి వస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య లావాదేవీ అయితే సమీకృత జీఎస్‌టీ (ఐజీఎస్‌టీ) పరిధిలోకి వస్తుంది. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి ఐజీఎస్‌టీ విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్‌టీ ఉండదు.

⇨ ఇ-కామర్స్ వ్యాపారులకూ జీఎస్‌టీ వర్తిస్తుంది. ఇ-కామర్స్ సంస్థలు అవి అందించే సేవలకు జీఎస్‌టీ చెల్లించాలి. ఈ సంస్థలు వినియోగదార్లకు వస్తు సేవలు అందించే సందర్భంలో వసూలు చేసే మొత్తాలపై పన్ను చెల్లించాలి.

⇨ సెక్యూరిటీస్ లావాదేవీలకు జీఎస్‌టీ లేదు. అంతేగాక ఎస్ఈజడ్ యూనిట్లు, ఎస్ఈజడ్ డెవలపర్లకు అందించే వస్తువులు, సేవలకు జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఉంది.

⇨ వ్యాపారులు దాఖలు చేసే జీఎస్‌టీ రిటర్న్‌లు, జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ వివరాలు ఇతరుల చేతికి అందకుండా జీఎస్‌టీ నెట్‌వర్క్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. అనధికారిక వ్యక్తులు ఎవరూ ఈ నెట్‌వర్క్‌లోకి చొరబడలేరు. ఆ మేరకు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పరంగా జాగ్రత్తలు పాటిస్తున్నారు. రిటర్న్‌లు దాఖలు చేసే వారికి, సంబంధిత అధికారవర్గాలకు తప్పించి ఇతరులకు వీటిని చూసే అవకాశం లేదు.

⇨ ప్రస్తుతానికి మద్యం, పెట్రోలియం ఉత్పత్తులు (ముడి చమురు, పెట్రోలు, డీజిల్, సహజ వాయువు, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్- ఏటీఎఫ్), విద్యుత్తులను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్‌టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకోవచ్చు

⇨ జీఎస్‌టీ నుంచి మద్యం, పెట్రోలియం ఉత్పత్తులకు మినహాయింపు ఇచ్చినప్పటికీ ప్రస్తుతం ఎటువంటి పన్నులు ఉన్నాయో, వాటిన్నింటినీ చెల్లించాల్సిందే.



మహాద్భుతాలను సాధించడానికి దృఢ నమ్మకం మూలం. - స్వామి వివేకానంద

**రద్దయ్యే కేంద్ర పన్నులు:** కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, సీవీడీ (కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ), ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవా పన్ను

**రద్దయ్యే రాష్ట్ర పన్నులు:** రాష్ట్ర వ్యాట్, కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా), ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు- పందెం- జూదంపై పన్ను

జీఎస్‌టీ కౌన్సిల్ నాలుగు రకాలైన పన్ను శ్లాబులను ఆమోదించింది. దీని ప్రకారం 5, 12, 18, 28 శాతం పన్ను రేట్లు అమలవుతున్నాయి. ఒక్కో పన్ను శ్లాబు కింద వచ్చే వస్తువులు, సేవలు ఏమిటనేది ప్రభుత్వం నిర్ణయించింది. బంగారం, బంగారు ఆభరణాలకు మాత్రం 3 శాతం ప్రత్యేక జీఎస్‌టీ రేటు ప్రతిపాదించారు.



మార్చిలో ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా ప్రారంభమైన జీఎస్‌టీ నెట్‌వర్క్ అందజేయనుంది. అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది 24.5 శాతం వాటా.. దేశంలోని వివిధ ఆర్థిక సంస్థలు 51 శాతం వాటా కలిగి ఉన్నాయి. వినియోగదారులకు, వ్యాపారులకు, ప్రభుత్వానికి సమానంగా మేలు చేసే సమగ్ర పన్నుల విధానమిది. సంక్లిష్ట పన్నుల వ్యవస్థకు చరమగీతం పాడి పారదర్శకమైన ఏకరీతి పన్నుల విధానం తీసుకురావడం వల్ల సామాన్యులకు ఊరట కలుగుతుంది. ఎగవేతకు మార్గాలు మూసుకుపోయి పన్నుల వసూళ్లు పెరుగుతాయి. ఫలితంగా ప్రభుత్వ ఆదాయం ఇనుమడించి మునుముందు పన్నుల రేట్లు తగ్గడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఎలాంటి బాదరబందీ లేని పన్ను విధానాలవల్ల దేశంలో వ్యాపారం కొత్తపుంతలు తొక్కుతుంది. జరిగే ప్రతి లావాదేవీ ఇంటర్నెట్‌లో నిర్దిష్టంగా నమోదవుతుంది. ఇన్‌పుట్ క్రెడిట్ ట్యాక్స్ ఒకరి నుంచి మరొకరికి కచ్చితంగా బదిలీ కావడం వల్ల అంతిమంగా వినియోగదారులు లబ్ధి పొందుతారు. ఫలితంగా పన్ను మీద పన్ను భారం తొలగుతుంది. బయటకు కనిపించని పన్నుల మోతతో మొన్నటి వరకూ ఉక్కిరిబిక్కిరైన వ్యాపార వర్గాలకు గొప్ప ఊరట లభిస్తుంది. దేశంలో ఎక్కడైనా, ప్రతి వస్తువుపైనా ఒకే తరహా పన్ను ఉండటం వల్ల వ్యాపారానికి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. అనేక పన్నులను ఒకే ఛత్రం కిందకు తీసుకురావడం, రవాణా ఖర్చులు తగ్గడం వల్ల దేశంలో ఎక్కడికక్కడ తయారీ, సేవా రంగాలు కొత్త జవసత్వాలు సంతరించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. నాణ్యమైన వస్తు, సేవలను తక్కువ ధరలకు ఎగుమతి చేయడానికి వీలు చిక్కుతుంది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పన్నుల వ్యవస్థను తీర్చిదిద్దేందుకు దేశంలో దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

2005 ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి వచ్చిన విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ఓ విప్లవాత్మక సంస్కరణ. కేంద్ర (అదనపు కస్టమ్స్ సుంకం, సర్‌ఛార్జీలు), రాష్ట్ర (విలాస, వినోద పన్ను) 'వ్యాట్' పరిధిలోకి రాకుండా వివిధ అంశాలు దాని బయటే ఉండిపోవడంతో విలువ ఆధారిత పన్నుల వ్యవస్థ లోపభూయిష్టంగా మారింది. ఈ అనుభవాల ఆధారంగా 'వ్యాట్'తో పోలిస్తే జీఎస్‌టీని మరింత సమగ్రంగా రూపొందించారు. 'వ్యాట్' నుంచి మినహాయింపు పొందిన ఎన్నో పరోక్ష పన్నులను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకువచ్చారు. ఆలోచన మొగ్గతొడిగింది మొదలు అమలులోకి వచ్చే



"రిటర్నుల దాఖలు, అనుచిత లాభాపేక్ష నిరోధక నిబంధనలపై ఆందోళన అనవసరం. రిటర్నులన్నీ ఆన్‌లైన్‌లోనే సమర్పించాల్సి ఉంటుంది కాబట్టి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవు. ఇచ్చిన రాయితీలు వినియోగదారులకు అందాలన్న ఉద్దేశంతోనే లాభాపేక్ష నిబంధన పెట్టారు. దాన్ని అమలు చేస్తే సమస్యలు తలెత్తవు."

**– నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి**

## జీఎస్‌టీ లెక్కింపు

ఒక వస్తువు తయారీదారుడి నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో పన్ను ఎలా ఉంటుందంటే..

ఒక వస్తువు తయారు చేయటానికి తయారీదారుడొకరు రూ.100 విలువైన ముడిపదార్థాలు కొనుగోలు చేశాడు. దానిపై జీఎస్‌టీ 10 శాతం అనుకుందాం. తయారీదారుడు తన శ్రమ, లాభం రూ.30 కలుపుకొని రూ.130 ధరకు హోల్‌సేల్ వినియోగదారుడికి దాన్ని విక్రయించాడు. దీనిమీద 10 శాతం జీఎస్‌టీ ప్రకారం రూ.13 పన్ను చెల్లించాల్సి వస్తుంది. కానీ ముడిపదార్థాల మీద అప్పటికే చెల్లించిన రూ.10 మినహాయింపు (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) తీసుకొని అదనపు విలువ అయిన రూ.30 మీద రూ.3 జీఎస్‌టీ చెల్లిస్తే సరిపోతుంది. హోల్‌సేల్ వ్యాపారి మరో రూ.20 కలుపుకొని రిటైలర్‌కు రూ.150 ధరకు విక్రయించాడు. దానిపై అంతకు ముందు ముడిపదార్థాల సరఫరాదారుడు, తయారీదారుడు చెల్లించిన పన్ను మొత్తం రూ.13 మినహాయింపు (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) పొందవచ్చు. హోల్‌సేల్ వ్యాపారి జోడించిన అదనపు విలువ అయిన రూ.20 మీద రూ.2 జీఎస్‌టీ మాత్రం చెల్లించాలి. రిటైల్ వ్యాపారి తుది వినియోగదారుడికి ఆ వస్తువును రూ.160కి విక్రయించాడు. అంటే అతని వద్ద అదనంగా రూ.10 విలువ పెరిగినందున దానిపై రూ.1 మాత్రమే పన్ను చెల్లించాలి. రూ.15 అంతకు ముందే చెల్లించి ఉన్నందున దానికి మినహాయింపు లభిస్తుంది. మొత్తం మీద వస్తువు విలువ పెరిగిన అన్ని దశల్లో చెల్లించాల్సి వచ్చిన పన్ను మొత్తం రూ.6 (3+2+1) (అంతకంటే ముందు దశల్లో చెల్లించిన పన్ను మినహాయింపు పొందిన తర్వాత) మాత్రమే.

> "జీఎస్టీ కారణంగా మరి కొందరు పన్ను పరిధిలోకి వస్తారు. దీంతో నిజాయితీగా పన్నులు చెల్లిస్తారు. ఈ కారణంగా ప్రభుత్వాల ఆదాయం పెరిగి, భవిష్యత్తులో పన్నులు తగ్గే అవకాశం ఉంది."
>
> **–పీయుష్ గోయల్, కేంద్ర మంత్రి**



వరకు దేశంలో జీఎస్టీది మూడు దశాబ్దాల ప్రస్థానం. విస్తృత చర్చల అనంతరం 2006–2007 బడ్జెట్ సమర్పణ సందర్భంగా అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి 2010 ఏప్రిల్ 1 నుంచి జీఎస్టీ అమలులోకి వస్తుందని ఘనంగా ప్రకటించారు. కానీ, 15వ లోక్‌సభ రద్దు కావడంతో జీఎస్టీ అమలు మాట ఎక్కడికక్కడేగా నిలిచిపోయింది. అనంతరం తిరిగి ఆ బిల్లును 2014 డిసెంబరులో ప్రవేశపెట్టగా, 2015లో అది ఆమోదం పొందింది.

## ప్రపంచ దేశాల్లో జీఎస్టీ

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో జీఎస్టీ, విలువ ఆధారిత పన్ను అమలవుతున్నాయి. 1954లో తొలిసారిగా ఫ్రాన్స్‌లో ఈ తరహా పన్నుల విధానం ప్రవేశపెట్టారు. మెక్సికో 1980లో, టర్కీ 1985లో, రష్యా 1991లో ఈ పన్నుల వ్యవస్థను అందిపుచ్చుకొన్నాయి. అయితే ఈ పన్నులు అనేక దేశాల్లో వివిధ రూపాల్లో అమలవుతున్నాయి. వివిధ వస్తూత్పత్తులకు ఇంచుమించు ఒకేరకం పన్ను వర్తింపజేస్తూ సింగపూర్ విలక్షణ పంథాలో పయనిస్తోంది. మరోవంక ఫ్రాన్స్, యూకే, ఇటలీల్లో భిన్న వస్తు, సేవలకు విభిన్న పన్ను రేట్లు వర్తింపజేస్తున్నారు. యూకే వంటి దేశాల్లో నిత్యావసర వస్తువులపై తక్కువ పన్ను వసూలు చేస్తున్నారు.. ద్రవ్యోల్బణాన్ని అదుపులో పెట్టేందుకు ఆయా దేశాలు గట్టి చర్యలతో ముందుకు సాగుతున్నాయి. అంతర్జాతీయ అనుభవాలను పరిశీలిస్తే జీఎస్టీ అమలు క్రమంలో కొన్ని సవాళ్లూ కళ్లకు కడతాయి. చిన్న వ్యాపార సంస్థలు జీఎస్టీ రేట్లకు భయపడి తమ వివరాలను ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయకుండా కొనసాగే ప్రమాదం ఉంది. వ్యాపారులు కొన్ని సందర్భాల్లో తమ అప్పుల వివరాలను తక్కువ చేసి చూపించే అవకాశాలూ ఉన్నాయి. వాపసు మొత్తాలను (రీఫండ్స్) ఆశించి వ్యాపారులు కొన్నిసార్లు తప్పుడు లెక్కలూ చూపించవచ్చు. పన్నులు వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించకుండా ఉండే వ్యాపారుల పట్ల పన్ను అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అంతర్జాతీయ అనుభవాలను బట్టి జీఎస్టీ అమలులోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల రెవెన్యూ గణనీయంగా పెరిగినట్లు స్పష్టమవుతోంది. సింగపూర్, మలేషియాల్లో జీఎస్టీ అమలయ్యాక ద్రవ్యోల్బణం అధికమైంది.




ధరాభారం వల్ల కొనుగోళ్లు మందగించి, అక్కడ జీడీపీ వృద్ధిపై కాస్తో కూస్తో ప్రతికూల ప్రభావం పడింది. అయితే 'యాంటీ ప్రాఫిటీరింగ్' నిబంధన వల్ల భారత్‌లో జీఎస్టీ సామాన్యులకు ఊరట కలిగించేదిగానే ఉంది.

సకల వైవిధ్యాలతో అలరారుతున్న భారత్ వంటి పెద్ద దేశంలో జీఎస్టీ అమలు అంత సులభమేమీ కాదు. అందుకే జీఎస్టీకి పూర్తిగా అలవాటుపడి, చిన్నా చితకా సమస్యలు తలెత్తితే పరిష్కరించుకోవడానికి వీలుగా భారత ప్రభుత్వం దేశంలోని వ్యాపార వర్గానికి రెండు నెలల గడువు ఇచ్చింది. వస్తు సేవల పన్ను అమలులో రాష్ట్రాల పన్ను రాబడికి విఘాతం కలిగితే జీఎస్టీ మండలి సిఫార్సుల మేరకు అయిదేళ్లపాటు కేంద్రమే ఆ నష్టం భరించే ఏర్పాట్లు కొత్త చట్టంలో ఉన్నాయి. దేశ ప్రజలు జీఎస్టీకి పూర్తిగా అలవాటుపడే వరకూ ఏడాది నుంచి ఏడాదిన్నరపాటు ఏదోస్థాయిలో ద్రవ్యోల్బణంపై ఆ ప్రభావం ఉండే అవకాశాలు కొట్టిపారేయలేం. నిత్యావసరాల్లో సగానికిపైగా వస్తువులకు కనిష్ఠ జీఎస్టీ శ్లాబులను వర్తింపజేయడంతో ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు అంతంత మాత్రమే! వినియోగదారుల పక్షాన ఎన్నో సానుకూలతలతో కొలువుతీరిన జీఎస్టీ వల్ల దేశంలో పన్నుల పరిధి మరింత పెరగడం ఖాయం. నిధుల అందుబాటు పెరిగితే వివిధ సంక్షేమ కార్యక్రమాలపై ఉదారంగా ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వానికి వెసులుబాటు దొరుకుతుంది. మౌలిక సౌకర్యాల కల్పనపై పెద్దఎత్తున నిధులు కేటాయించేందుకు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశం ఏర్పడుతుంది. వస్తు సేవల పన్ను అమలు క్రమంలో తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తినా దీర్ఘకాలంలో మాత్రం దీనివల్ల దేశానికి ఎనలేని మేలు జరుగుతుందనడంలో సందేహం లేదు. ■

> "భారత సమాఖ్య వ్యవస్థకు లభించిన ఘనమైన విజయమిది. ఏకీకృత విపణి ఏర్పాటు దిశగా గొప్ప ముందడుగిది. రానున్న సంవత్సరాల్లో దేశంలోని వెనకబడిన ప్రాంతాల పారిశ్రామికీకరణకు, పారిశ్రామిక ఎగుమతుల పెంపుదలకు ఏకీకృత పన్నుల వ్యవస్థ దోహదపడుతుంది. ఉత్పత్తిదారులు పన్నులకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలన్నీ దీంతో తొలగిపోతాయి. జీఎస్టీ వ్యవస్థను అమలులోకి తేవడంతో దేశాభివృద్ధి పథంలో పెద్ద ముందడుగు పడింది."
>
> **– విజయ్ కేల్కర్, జీఎస్టీ రూపకర్త**

> "జీఎస్టీ వల్ల స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి చెందుతుందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ఏ ఉత్పత్తిని ఎంతకు అమ్ముతున్నారు, దానిపై ఏ మేరకు పన్ను వసూలు చేస్తున్నారు వంటి ఎన్నో వివరాలన్నీ జీఎస్టీ వల్ల ప్రభుత్వానికి అందుబాటులోకి వస్తాయి. అది దాని గొప్పతనం. ఆర్థిక వ్యవస్థ ఏ దిశలో సాగుతోందన్న దానిపై ప్రభుత్వం సరైన రీతిలో విశ్లేషణ జరపడానికి ఆ గణాంక వివరాలు తోడ్పడతాయి. కాకపోతే సత్ఫలితాల కోసం మనం కొంచెం ఓర్పు వహించాలి. ప్రభుత్వానికి కొన్నేళ్ల సమయం ఇవ్వాలి."
>
> **– ఆర్.నారాయణమూర్తి, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు**



భూ ప్రపంచం మన మాతృభూమి – సమస్త మానవాళీ మన జాతి. – శ్రీ వీర సావర్కార్

వర్తమానం

# వినియోగదారుడికి మేలు చేసే సంస్కరణ


డా॥ కె.రవీంద్ర
రిటైర్డ్ జాయింట్ కమిషనర్, కమర్షియల్ టాక్స్
జీఎస్టీ నిపుణులు




దేశ చరిత్రలో కీలక, చారిత్రాత్మక సంస్కరణగా నిలిచిపోయే జీఎస్టీ పన్ను చట్టాన్ని పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీ, ఇతర అతిరథ మహారథుల మధ్య ఆవిష్కరించారు. అంతేకాదు కొత్త పన్ను విధానం అమల్లోకి వచ్చే జూలై 1న ఇకపై 'జీఎస్టీ దినోత్సవం'గా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఈసీ కార్యాలయాల్లో ఈ వేడుక నిర్వహిస్తారు. పన్ను కార్యాలయాలన్నింటినీ జీఎస్టీ సేవా కేంద్రాలుగా మార్చి పన్ను చెల్లింపుదార్లు కొత్త విధానంలోకి మారేందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ శాఖ తెలిపింది.

నిర్మాణాలపై జీఎస్టీ రేటును 18 శాతంగా నిర్ణయించినా, భూమి విలువను మినహాయించడం శుభపరిణామం. భూమి విలువపై పన్ను లేనందున, నిర్మాణాలపై వాస్తవంగా చెల్లించే రేటు 12 శాతమే అవుతుంది. సిమెంట్, స్టీల్, నిర్మాణ పనులకు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ రూపంలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. ఈ ప్రయోజనాలను వినియోగదారులకు బదలాయిస్తే కొనుగోలుదారులకు లబ్ధి చేకూరుతుంది. దీంతో అపార్ట్‌మెంట్లు, ఇండ్ల రేట్లు తగ్గి సామాన్యుడికి మేలు కలుగుతుంది.

జీఎస్టీలో ఎరువులపై 12 నుంచి 5 శాతానికి పన్ను తగ్గించడం రైతులకు విశేషంగా మేలు చేస్తుందనడంలో సందేహం లేదు. ఈ నిర్ణయంతో ఎరువుల ధరలు తగ్గుతాయి. అటు ట్రాక్టర్ విడిభాగాలపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడమూ రైతులకు మేలు చేకూర్చేదే.




ఇకపై రాష్ట్ర సరిహద్దుల్లో వాణిజ్య పన్నుల శాఖ చెక్‌పోస్టులు కనిపించవు. చెక్‌పోస్టులు ఎత్తేస్తే అక్రమ రవాణాకు ఆస్కారం కలుగుతుందన్న వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో మొబైల్ బృందాలను ఏర్పాటు చేయడం సానుకూలాంశమే. దీంతో చెక్‌పోస్టుల వద్ద వాహనాలు బారులు తీరాల్సిన అవసరం లేకపోవడంతో సమయం, ఇంధనం ఆదా అవుతుంది. సరకు రవాణా వేగం పెరుగుతుంది.

### తెలంగాణకు లాభమే

జీఎస్టీతో తెలంగాణకు లాభమే కానీ నష్టమయితే లేదు. మద్యం, పెట్రోల్ ఉత్పత్తులపై పన్ను విధింపు, వసూళ్లు జీఎస్టీ పరిధిలో లేవు. ఇవి రాష్ట్రాలే చూసుకుంటాయి. 2016-17లో వాణిజ్య పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.35,231 కోట్లు ఆదాయం వస్తే దీనిలో మద్యం, పెట్రోల్ ఉత్పత్తులపై పన్నుల రూపంలో వచ్చిన మొత్తం రూ.15,834 కోట్లు. మిగిలిన రూ.19,397 కోట్ల ఆదాయం జీఎస్టీ పరిధిలోకి వచ్చింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాలకు సేవలపై పన్ను విధించే అధికారం లేదు. అయితే జీఎస్టీ వచ్చాక వస్తువులతో పాటు సేవలపైనా పన్ను విధించే అధికారం సంక్రమించింది.

ఈ పన్ను సంస్కరణ ఆర్థిక ఏకీకృతానికి ఉపయోగపడుతుంది. ధరల్లో స్థిరత్వానికి, ఆదాయాలను తటస్థీకరించడానికి ఈ పన్ను సంస్కరణలు తోడ్పడుతాయి. జీఎస్టీ అనేది రాజకీయ అంశం కాదు. పెను సంస్కరణ. పెద్దనోట్ల రద్దు అనంతరం పన్ను వసూళ్లు పెరిగాయి. దాదాపు 90 లక్షల మంది కొత్తగా పన్ను పరిధిలో చేరారు. దాదాపు కోటి మంది వర్తకులు, వ్యాపారులు జీఎస్టీ చట్రం కిందకు వస్తారు. జీఎస్టీ పన్ను కూడా విస్తరిస్తుంది. ఒకే దేశం - ఒకే పన్ను - ఒకే మార్కెట్ కల జీఎస్టీతో సాకారమవుతుంది. దాదాపు 130 కోట్ల జనాభా, 2.3 ట్రిలియన్ అమెరికా డాలర్ల ఆర్థిక వ్యవస్థ గల దేశాన్ని ఏకీకృత మార్కెట్‌గా రూపొందించడం సామాన్య విషయం కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాధించిన విజయం.

**(94408 55555 నెంబర్‌లో రచయితను సంప్రదించి జీఎస్టీపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు)**■

# స్మార్ట్‌సిటీగా కరీంనగర్



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ సిటీస్ జాబితాలో కరీంనగర్‌కు స్థానం దక్కింది. స్మార్ట్ సిటీస్ పథకంలో భాగంగా మరో 30 స్మార్ట్ నగరాలను కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు ప్రకటించారు. కేరళ రాజధాని తిరువనంతపురం మొదటి స్థానంలో.. ఛత్తీస్‌గఢ్ కొత్త రాజధాని నయా రాయ్‌పూర్ రెండవ స్థానాల్లో నిలిచాయి. కరీంనగర్ సహా 30 నగరాలను రూ.57,393 కోట్లతో మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది. కాగా తెలంగాణ నుంచి కరీంనగర్‌కు చోటు కల్పించడంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి మోదీకి, కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

వర్తమానం

# విజయవంతమైన ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన

• రాకా



మూడు దేశాల పర్యటన చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది. మామూలుగా నైతే ఒక ప్రధానమంత్రి మూడు దేశాలకు వెళ్లారంటే ఒక వారం ఖాయంగా పడుతుంది. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా, పోర్చుగల్, నెదర్లాండ్స్ పర్యటనకు కేవలం 95 గంటలు పట్టింది. ఈ మూడు దేశాల్లోనూ ఆయన ఒక్క రాత్రి నిద్రపోలేదు. ఒక్క క్షణం వృథా చేయలేదు. కావలసిన నిద్రను విమాన ప్రయాణంలోనే తీసుకున్నారు. దాదాపు 33 గంటలు విమాన ప్రయాణంలో గడిచింది. సమావేశాలు, సమీక్షల సమయాన్ని వదిలేస్తే ప్రధాని తన నిద్రను విమానాల్లోనే కానిచ్చేశారు. పోర్చుగల్ రాజధాని లిస్బన్ చేరేందుకు పది గంటలు ప్రయాణించాక ఆయన అక్కడ హోటల్‌లో బస చేయలేదు. విమానాశ్రయంలోని విఐపీ లాంజ్‌లోనే తొలి సమావేశం నిర్వహించి, నేరుగా పోర్చుగీస్ ప్రభుత్వంలో చర్చలల్లో పాల్గొన్నారు. ఒక్క క్షణం విశ్రాంతి తీసుకోకుండా సాయంత్రం ఏడింటికి అమెరికాకు ప్రయాణమయ్యారు. ఆరు గంటలు విమాన ప్రయాణం చేసి, అమెరికాలో రెండు రోజుల్లో పదిహేడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇక్కడ కూడా ఆయన ప్రయాణ సమయంలోనే నిద్ర పోయారు. ఆ తరువాత మళ్లీ నెదర్లాండ్స్‌కి పయనమయ్యారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తరువాత బయలుదేరి తెల్లవారునే ఢిల్లీలో దిగారు. ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా ఆయన అత్యంత కీలకమైన ఈ మూడు దేశాల పర్యటనను ముగించారు.

పోర్చుగల్‌లో ప్రధాని ఆ దేశంతో 11 ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఇరు దేశాల మధ్య నాలుగు మిలియన్ యూరోల ఫండ్‌ను





## సీఈవోలతో మోదీ సమావేశం

అమెరికా పర్యటనలో ప్రధాని మోదీ అక్కడి ప్రముఖ సంస్థల సీఈవోలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. గత మూడేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, భవిష్యత్తు చర్యల గురించి వివరించారు. గత మూడేళ్లలో అనుసరించిన విధానాలతో భారత్‌కు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) ఎక్కువగా వచ్చాయని తెలిపారు. "మొత్తం ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. వ్యాపారం సులభతరం చేయడానికి, కనిష్ట ప్రభుత్వం, గరిష్ట పరిపాలన కోసం ఏడువేల సంస్కరణలు చేపట్టాం." అని మోదీ చెప్పారు. "భారత వృద్ధి గాథ.. భారత్, అమెరికా రెండింటికీ ఉభయతారక విజయ భాగస్వామ్యాన్ని అందిస్తుంది. ఈ విజయభాగస్వామ్యంలో పాలుపంచుకోవడానికి అమెరికా సంస్థలకు గొప్ప అవకాశం ఉంది." అని మోదీ అన్నారు. భారత్‌లో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) సంస్కరణ మైలురాయిగా అభివర్ణిస్తూ జీఎస్‌టీ అమలు అమెరికా బిజినెస్ స్కూల్స్‌లో ఒక పాఠ్యాంశం కావచ్చని సూచించారు. యాపిల్ సీఈఓ టిమ్‌కుక్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, జాన్ ఛాంబర్స్ (సిస్కో), జెఫ్ బెజోస్ (అమెజాన్) శంతను నారాయణ్ (అడోబ్), అజయ్ బంగా (మాస్టర్‌కార్డ్), డేవిడ్ ఫర్ (ఎమర్సన్), డగ్ మెక్‌మిలన్, పునీత్ రంజన్ (డెలాయిట్ గ్లోబల్), ముఖేష్ ఆఘి (అమెరికా-భారత్ వాణిజ్య మండలి ప్రెసిడెంట్) తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ నుంచి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి ఎస్.జైశంకర్, అమెరికాలో భారత రాయబారి నవ్‌తేజ్ శర్మ పాల్గొన్నారు.



సాధారణంగా విజ్ఞులు వింటారు, మేధావులు మాట్లాడుతారు, మూర్ఖులు వాదిస్తారు.

## గ్లోబల్ టెర్రరిస్టుగా సలావుద్దీన్

భారత ప్రధాని మోదీ అమెరికా సందర్శనకు కొన్ని గంటల ముందే, పాకిస్థాన్‌లో ఉంటున్న హిజ్బుల్ ముజాహిద్దీన్ నేత సలావుద్దీన్‌ను ప్రపంచ ఉగ్రవాదిగా గుర్తిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. దీంతో కశ్మీర్‌లో అల్లకల్లోలానికి కారణం సలావుద్దీనేనని భారత్ చెప్తున్నవి కేవలం ఆరోపణలే అనే పాకిస్థాన్ కపట వేషాలు బయటపడ్డాయి. సలావుద్దీన్‌ను అమెరికా గ్లోబల్ టెర్రరిస్టుగా గుర్తించడం పాకిస్థాన్‌కు గట్టి ఎదురుదెబ్బ. ఇది మోదీ దౌత్యం సాధించిన విజయం.

ఏర్పాటు చేయాలని, అట్లాంటిక్ సముద్ర అధ్యయనం చేయాలని, ఇరు దేశాల మధ్య డబుల్ టాక్సేషన్ బాధ లేకుండా చేయాలని, క్రీడలు, సంస్కృతిలో భాగస్వామ్యం పెరగాలని, నానో టెక్నాలజీ పరిశోధనల్లో సహకరించు కోవాలని ఒప్పందాలు జరిగాయి.

అదే విధంగా నెదర్లాండ్స్‌లో ప్రధానమంత్రి ఆ దేశపు పారిశ్రామికవేత్తలను, పెట్టుబడి దారులను భారత్‌లో మేకిన్ ఇండియాలో పాలుపంచుకోవలసిందిగా కోరారు. పోలండ్ భారతదేశానికి అతి పెద్ద ఎగుమతి దారుల్లో అయిదవ దేశం. యూరోపియన్ యూనియన్ లో వస్తున్న మార్పుల నేపథ్యంలో, యూరప్‌లో ఆర్థిక రంగంలో, ముఖ్యంగా ఇస్లామిక్ దాడులు పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో ఈ పర్యటన ఎంతో కీలకం.

ఇక అమెరికా విషయానికి వస్తే అమెరికన్ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన తరువాత వైట్ హౌస్‌కి తొలి అతిథి నరేంద్ర మోదీయే. ఇది అమెరికా భారత్‌కు ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనం. అమెరికా ఫస్ట్ అనే ట్రంప్‌కు, మేకిన్ ఇండియా అనే మోదీల మధ్య జరిగిన ఈ సమావేశం పట్ల ప్రపంచమంతా ఆసక్తి చూపించింది. రక్షణ పరమైన ఒప్పందాలు, సహకారం హిందూ మహాసముద్ర భద్రత, వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగింపు వంటి అంశాలపై కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రపంచంలోని రెండు అతి పెద్ద ప్రజాస్వామ్యల మధ్య చర్చలు సహజంగానే ఆసక్తిని రేకెత్తిస్తాయి. అన్నిటికన్నా ముఖ్యమైనది ఇరు దేశాలు విడుదల చేసిన సంయుక్త ఒప్పందం.

## మోదీ ట్రంప్ సంయుక్త మీడియా సమావేశంలో నేతల వ్యాఖ్యలు



**మోదీని ఉద్దేశిస్తూ ట్రంప్:**

- భారత్–అమెరికాల మధ్య అనుబంధం ఎప్పుడు ఇంత బలమైందిగా లేదు. మోదీ, నేను సోషల్ మీడియాలో ప్రపంచ నాయకులం. నేను మోదీకి సెల్యూట్ చేస్తున్నాను. నేను మీకు సెల్యూట్ చేయడానికి లెక్కలేనన్ని కారణాలు ఉన్నాయి. అందులో భారత్ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం కావడం ఒకటి.
- ఇరు దేశాల్లో ఉద్యోగాల కల్పన కోసం మీతో కలిసి పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. వ్యాపారాలను మరింత ప్రోత్సహించేందుకు ఉన్న కొన్ని అడ్డంకులను తొలగిస్తే బావుంటుంది. దీనికి తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నాను.
- ఆర్థిక రంగంలో సహకారాన్ని విస్తృతం చేసుకునేందుకు మోదీ.. నా కూతురు ఇవాంకను భారత్‌కు ఆహ్వానించారు. అమెరికాకు విచ్చేసి మా ఆతిథ్యం స్వీకరించినందుకు మోదీ మీకు థ్యాంక్స్. భారత్, అమెరికాలు ఎల్లప్పుడూ స్నేహహస్తాన్ని చాస్తాయి. పరస్పరం గౌరవించుకుంటాయి.

**ట్రంప్‌ను ఉద్దేశిస్తూ మోదీ:**

- భారత్ గురించి మీ వ్యాఖ్యలకు ధన్యవాదాలు. ఈ రోజు మీరు చాలా సమయం వెచ్చించారు. మన ఇద్దరి మధ్య సాగిన సంభాషణలు భారత్–అమెరికాల మధ్య సంబంధాల్లో కీలకం అవుతాయి. నా విజన్ 'న్యూ ఇండియా'కు ట్రంప్ విజన్ 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్'లు విడివిడిగా కంటే కలివిడిగా సాగితే విజయం సాధిస్తాయని నాకు అనిపిస్తోంది.
- ఇండో పసిఫిక్ రీజియన్‌లో శాంతి భద్రతలను నెలకొల్పడం ఇరు దేశాల లక్ష్యం. మీ సారథ్యంలో ఇరుదేశాల సంబంధాలు కొత్త ఎత్తుకు చేరతాయని ఆశిస్తున్నాను. నేను మీకు కీలక భాగస్వామిని కాగలను. మీరు, మీ కుటుంబ సభ్యులందరితో కలిసి భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నాను.

ఈ ఒప్పందంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఎగుమతి చేయడాన్ని గురించి, ఇస్లామిక్ జిహాదీ వాదంపై ఉమ్మడి పోరు గురించి ప్రకటన చేయడం చాలా కీలకమైనది. పాకిస్థాన్‌లో ఈ ప్రకటన తాలూకు ప్రకంపనలు అప్పుడే మొదలయ్యాయి. పాకిస్థాన్ కంగారుపడి దిద్దుబాటు చర్యలను చేపడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్ నిజాయితీ మీద మన సందేహాలు మనకున్నా ఈ ఒప్పందం వల్ల దక్షిణాసియా, హిందూ మహాసముద్ర ప్రాంతంలో గణనీయమైన మార్పులు రాబోతున్నాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. ఈ విధంగా మోదీ మూడు దేశాల పర్యటన అత్యంత విజయవంతమైన దౌత్య యత్నంగా మనం చెప్పవచ్చు. ■

మనమాట



Mann Ki Baat

# పనికొచ్చే పనులు చేద్దాం

## మన్ కీ బాత్‌లో మోదీ



**అందరికీ ఉపయోగపడే పనులు చేయడం ద్వారా ఏకీకృత భావనలు పెరుగుతాయని, స్నేహపూరిత సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ ఆకాంక్షించారు. తనకొచ్చిన లేఖల్లో ప్రజల ఆకాంక్షలను, వారి కలుపుగోలుతనాన్ని, ఇతరుల కోసం జీవించే తత్వాన్ని ప్రధాని విశదీకరించారు. ఆకాశవాణిలో జూన్ 25న ప్రసారమైన 'మన్ కీ బాత్' (మనసులో మాట)లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అనేక అంశాలపై తన అభిప్రాయాలను ప్రజలతో పంచుకున్నారు. ఆ ప్రసంగంలోని ముఖ్యాంశాలు చూద్దాం.**

- పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉత్తర ప్రదేశ్‌లోని బిజనోర్‌కు చెందిన ముబారక్‌పూర్ గ్రామం ఆదర్శంగా నిలిచింది. ఈ గ్రామం జనాభా 3,500. మెజారిటీ ప్రజలు ముస్లింలే. రంజాన్ సందర్భంగా ఈ గ్రామీణులంతా కలిసి మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పథకం కింద ప్రభుత్వం వీరికి 17 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించింది. కాని దీనిని వారు తిరస్కరించారు. "మా మరుగుదొడ్లను మేమే కట్టించుకుంటాం. డబ్బులు మావే, శ్రమదానం కూడా మాదే" అని చెప్పారు. ఈ 17 లక్షల రూపాయలను కేంద్రం మరో గ్రామం అభివృద్ధికి వినియోగించవచ్చునని వీళ్లు సలహా ఇచ్చారు. ఇలాంటి అద్భుత నిర్ణయం తీసుకున్న ముబారక్‌పూర్ వాసులకు అభినందనలు.
- ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా వాసులు మార్చి 10న ఉదయం 6 గంటల నుండి మార్చి 14 ఉదయం 10 గంటల వరకు 100 గంటల పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. నూరు గంటల సమయంలో 71 గ్రామ పంచాయతీల్లో 10 వేల మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు.
- 2017 జూన్ 21న ప్రపంచమంతా యోగామయంగా మారిపోయింది. జలపాతాల నుండి పర్వతాల వరకు ప్రభాత కాలంలో ప్రజలందరూ సూర్య కిరణాలకు స్వాగతం పలికారు. ఈ విషయం భారతీయులందరికీ గర్వకారణం. దీని అర్థం ఇంతకు ముందు ప్రజలకు యోగా గురించి తెలియదని కాదు. మొత్తం ప్రపంచాన్ని కలిపే సూత్రంగా యోగా పరిణమించింది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు జూన్ 21న యోగాసనాలు వేశాయి.
- ప్రజల్లో పుస్తకాలు చదివే ప్రవృత్తి పెరగాలని, పుస్తకాల పట్ల చైతన్యం పెరగాలని కేరళలోని పి.ఎన్.పనికర్ ఫౌండేషన్ రీడింగ్ డే, రీడింగ్ మంత్ సెలబ్రేషన్స్ జరిపింది. అక్కడ పుష్పగుచ్ఛానికి బదులుగా పుస్తకాలు ఇవ్వడం నాకు నచ్చింది. గుజరాత్‌లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పుష్పగుచ్ఛానికి బదులు పుస్తకాలు లేదా ఖాదీ చేతి రుమాలుతో స్వాగతం పలకాలనుకున్నాం. గుజరాత్‌లో నేను ఉన్నంత కాలం ఈ సంప్రదాయం అలవాటుగా మారిపోయింది. ఇక్కడికి వచ్చాక ఈ అలవాటు తప్పిపోయింది. పుష్పగుచ్ఛం కొద్దిసేపటికే వాడిపోతుంది. అయితే, పుస్తకం మన ఇంట్లో భాగమైపోతుంది. ఖాదీ చేతి రుమాలుతో స్వాగతం చెప్తే ఎంతో మంది పేదలకు మనం సహాయం చేసినట్లవుతుంది. ఖర్చు కూడా తగ్గుతుంది. గత ఏడాది లండన్ వెళ్లినప్పుడు బ్రిటిష్ రాణి ఎలిజిబెత్ నన్ను భోజనానికి పిలిచి ఆతిథ్యం అందించారు. తరువాత ఆమె నాకు నూలుతో తయారైన ఓ చిన్న చేతి రుమాలును చూపించారు. తన పెళ్లి రోజున ఈ చేతి రుమాలును మహాత్మ గాంధీ ఇచ్చిన కానుక అని వివరించారు.
- తమిళనాడులోని మధురైవాసి అరుల్‌మొళి శరవణన్ అనే మహిళ వ్యాపారం చేసి ఆర్థిక సాధికారతను సాధించేందుకు నిర్ణయించుకున్నారు. ముద్ర పథకం ద్వారా బ్యాంకులో రుణం పొందారు. ఇంటర్‌నెట్‌లో ఈజీఇఎమ్ సైటుకు వెళ్లి, అందులో తమ పేరు, వ్యాపారం వివరాలు నమోదు చేయించుకున్నారు. తాను అమ్మదలిచిన వస్తువుల జాబితాను అందులో పెట్టారు. ప్రధాన మంత్రి కార్యాలయం రెండు ఫ్లాస్క్‌లను కొనుక్కుందని ఆమె రాసిన ఉత్తరం సంతోషం కలిగించింది.
- మన దేశానికి చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ ఇండోనేషియా ఓపెన్‌లో దిగ్విజయం సాధించాడు. మన కీర్తి పతాకాన్ని వినువీధిలో ఎగురవేశాడు. ఈ మహత్తర విజయానికి శ్రీకాంత్‌ను, ఆయన కోచ్‌ను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. కొన్ని రోజుల క్రితం పరుగుల రాణి పి.టి.ఉష నెలకొల్పిన ఉషా స్కూల్ ఆఫ్ అథ్లెటిక్స్‌లో సింథెటిక్ ట్రాక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం నాకు దక్కింది. క్రీడారంగానికి మనం అందించే ప్రాముఖ్యాన్ని బట్టి క్రీడాకారులు తమ క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకుంటారు. చదువులతో పాటు క్రీడారంగంలో కూడా ముందంజ వేయాలి. విద్యార్థులకు క్రీడారంగంలో ఏ మాత్రం ఆసక్తి ఉన్నా ప్రోత్సహించాలి.
- దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో జగన్నాథ రథ యాత్రను ఎంతో పవిత్ర భావంతో జరుపుతున్నారు. అణగారిన వర్గాలు భగవాన్ జగన్నాథుడితో ప్రగాఢమైన అనుభూతులు పెనవేసుకొన్నారు. భగవాన్ జగన్నాథుని దేవాలయాన్ని, ఆ ఆలయ సంప్రదాయాలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్ఫూర్తిగా ప్రశంసించారు. బాబాసాహెబ్ జీవితాన్ని, ఆయన రాసిన పుస్తకాలను చదివిన వారు ఇది గ్రహించే ఉంటారు. ఎందుకంటే, సామాజిక న్యాయం, సామాజిక సమానత్వం ఈ రెంటిలోనూ స్వయంసిద్ధంగా ముడిపడివున్నాయి.

**-జనసందేశ్ ప్రతినిధి**



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. - దీన్‌దయాళ్జీ

ముఖాముఖి



# గిట్టుబాటు ధరలతోనే రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**మండసార్‌లో ఇటీవల జరిగిన రైతుల హింసాత్మక ఆందోళన నేపథ్యంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రైతుల రుణ సమస్యలకు ఒక శాశ్వత పరిష్కారంగా గిట్టుబాటు ధరలు కల్పించే పథకాలు రూపొందించారు. ఇటీవల ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మండసార్ గొడవలకు రాజకీయ, రాజకీయేతర కారణాలున్నాయని అభిప్రాయపడ్డారు. లోక్‌సభతో పాటే రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగినా ఎదుర్కోడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆ ఇంటర్వ్యూలోని కొన్ని భాగాలు:**

**ప్ర: మండసార్ ఇటీవల వార్తల్లోని అంశంగా మారింది. దీని నుంచి ప్రతిపక్షం లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందా?**

**జ:** వ్యవసాయరంగంలో మధ్యప్రదేశ్ ఘన విజయాలు సాధించింది. ఈ రంగంలో 20 శాతం వృద్ధి రేటు కొనసాగిస్తున్నాం. రైతులకు ఎన్నో ప్రయోజనాలు కల్పించాం. ఫలితంగా పంటలు పుష్కలంగా పండి ధరలు పడిపోయాయి. ఈ అధిక దిగుబడి మేము సాధించిన విజయం. కానీ దీనికి ఆందోళనతో లోతైన సంబంధం లేదు. అంతమాత్రాన రైతులు గొడవ చేయాల్సిన అవసరం లేదు. దీనివెనుక రాజకీయ, ఇతర కారణాలున్నాయి. మేము దానిపై దర్యాప్తు చేస్తున్నాం. ముఖాలకు ముసుగులు వేసుకుని, చేతుల్లో రాళ్ళు పట్టుకుని వాహనాలకు, దుకాణాలకు నిప్పు పెట్టిన వాళ్ళు రైతులు మాత్రం కాదని నేను కచ్చితంగా చెప్పగలను.

**ప్ర: రుణమాఫీ ఫ్యాషన్ అయిందన్న కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడుతో మీరు ఏకీభవిస్తారా?**

**జ:** ఆయన ఆ మాట అన్న సందర్భం వేరు. మధ్యప్రదేశ్‌లో మేము వడ్డీ లేకుండా, పది శాతం రాయితీతో కూడా విత్తనాలు, ఎరువుల కోసం రైతులకు రుణాలు ఇస్తున్నాం. రాష్ట్రంలోని రైతుల్లో 72 శాతం మంది సకాలంలో రుణాలు చెల్లించి మళ్ళీ రుణాలు పొందుతారు. ఇది వారికి సులభంగా అనిపిస్తుంది. పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందడం ఎలా అన్నది ఇక్కడ ముఖ్య సమస్య. రుణాలు తిరిగి చెల్లించలేని రైతులు కొందరు ఉన్నారు. వారిని కూడా పది శాతం సబ్సిడీ రుణాల పరిధిలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నాం.

**ప్ర: రుణమాఫీ ఆర్థికంగా సరైన చర్యకాదని మీ ఉద్దేశమా?**

**జ:** మేము రైతు అనుకూల చర్యలు తీసుకుంటూనే ఉన్నాం, తీసుకుంటాం కూడా. రైతుకు నిజంగా సాయం చేయాలంటే ఇదే సానుకూలమైన, సమర్థమైన విధానం అని నా అభిప్రాయం. దీని ద్వారా రైతుకు లాభం చేకూరుతుంది, గిట్టుబాటు ధరలు లభిస్తాయి.

**ప్ర: అంటే మీ దృష్టిలో రుణమాఫీ కంటే గిట్టుబాటు ధరలే రైతుకు బాగా ఉపయోగమా?**

**జ:** కచ్చితంగా.

**ప్ర: కేంద్ర, రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని ప్రధానమంత్రి అంటున్నారు. లోక్‌సభతో పాటే మధ్యప్రదేశ్ శాసనసభకు కూడా ఎన్నికలు జరిగితే పరిస్థితి ఎలా ఉంటుంది?**

**జ:** ఈ ఆలోచనను నేను కూడా సమర్థిస్తాను. ప్రధానమంత్రి ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారు. ఇది చాలా సమర్థమైన విధానం. తరచూ ఏదో ఒక ఎన్నిక వల్ల దేశ పురోగతి కుంటుపడుతోంది. ప్రతి ఆరునెలలకు ఒకసారి ఐదారు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతాయి. దృష్టి అభివృద్ధి నుంచి ఎన్నికల్లో విజయం సాధించడం మీదకు మళ్ళుతుంది. దీనివల్ల డబ్బు ఖర్చు కూడా ఎక్కువే. ఒకేసారి అన్ని ఎన్నికలూ జరిగితే మంచిది. అటువంటి ప్రతిపాదనే వస్తే మధ్యప్రదేశ్ తప్పనిసరిగా సమర్థిస్తుంది.

**ప్ర: మీరు నాలుగోసారి ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఇది మీకు నష్టం కలిగిస్తుందని భావిస్తున్నారా?**

**జ:** నేను మండసార్‌కు వెళ్లి రోడ్డు మార్గంలో తిరిగి వచ్చాను. దారిలో ప్రజలు, ముఖ్యంగా రైతులు, నాపట్ల చూపిన ప్రేమాదరణలు ఉత్సాహాన్నిచ్చాయి.

**ప్ర: మీరు 'ఆనంద విభాగం' అనే ప్రభుత్వ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకోవలసినంత విజయం సాధించిందా?**

**జ:** ఇది ఒక అపూర్వ ప్రయోగం... మేము ఆనంద కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. తమ వద్ద అధికంగా ఉన్న వస్తువులను ఎవరైనా ఇక్కడ ఇచ్చి వెళ్ళవచ్చు. ఉదాహరణకు మీ దగ్గర నాలుగు కోట్లు ఉంటే వాటిలో ఒక దాన్ని ఈ ఆనంద కేంద్రంలో ఇచ్చి వెళ్ళవచ్చు. పేదలకు వాటిని ఇస్తారు. దీనివల్ల ప్రజలకు ప్రయోజనం కలగడాన్ని చూస్తున్నాం. ప్రతి రాష్ట్రంలోనూ ఈ ప్రయోగం చేయవచ్చు. ఇవ్వడంలో ఉన్న ఆనందాన్ని దీనిద్వారా ప్రజలు పొందవచ్చు.

**ప్ర: రాష్ట్రపతి ఎన్నికల్లో కుల రాజకీయాలు ప్రవేశించాయని భావిస్తున్నారా?**


**జ:** సంప్రదింపుల తరువాత బిజెపి, ప్రధాన మంత్రి, పార్టీ అధ్యక్షుడు ఒక అభ్యర్థిని నిర్ణయించారు. కులాన్ని బట్టి గాక ఆ వ్యక్తి చిత్తశుద్ధి, సామర్థ్యం, ఔచిత్యం తదితర గుణాల ఆధారంగా ఆ వ్యక్తిని అభ్యర్థిగా నిర్ణయించడం జరిగింది. ఆయన పేద, బడుగు వర్గాల కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారు. అనేక హోదాల్లో పనిచేశారు. విద్యావంతుడు, రాజ్యాంగాన్ని బాగా ఆకళింపు చేసుకున్న వ్యక్తి, న్యాయవాద వృత్తిలో ఉన్నవారు. అందువల్ల ఆయన సరైన అభ్యర్థి అన్నది నా అభిప్రాయం.

**ప్ర: ప్రతిపక్షం కూడా దళిత అభ్యర్థినే నిలబెట్టింది కదా?**

**జ:** ప్రతిపక్షం కులం గురించి మాట్లాడటం మొదలుపెట్టింది. మేము కులప్రసక్తి లేకుండా ఒక పార్టీ కార్యకర్తను, అన్ని అర్హతలు కలిగిన వ్యక్తిని అభ్యర్థిగా నిర్ణయించాం. ఆయన కూడా అదే కులంలో జన్మించి ఉంటే అది ఇంకా మంచిదే కదా.


**–జనసందేశ్ ప్రతినిధి**

# శ్యామా ప్రసాద్ స్మరణలో



ఢిల్లీలో బిజెపి జాతీయ కార్యాలయంలో శ్యామా ప్రసాద్‌కు నివాళులు అర్పించిన అమిత్ షా

జనసంఘ్ వ్యవస్థాపకుడు డా॥ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకొని జూన్ 23న ఆ మహనీయుడికి బిజెపి నేతలు అనేక కార్యక్రమాల ద్వారా నివాళులు అర్పించారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు బిజెపి నేతలు శ్యామా ప్రసాద్‌ను స్మరించుకున్నారు. కొందరు మొక్కలు నాటితే.. మరికొందరు పుస్తకాలు పంచిపెట్టారు. శ్యామా ప్రసాద్ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా బిజెపి నేతలు ప్రతిన బూనారు.





మహబూబ్ నగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం



హైదరాబాద్ ఎల్బీనగర్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన పేరాల శేఖర్ రావు, భరత్ గౌడ్



అమీన్‌పూర్ మండలం బీరంగూడలో మొక్కలు నాటిన జి.వి.వి.గిరి, బిజెపి నేతలు



మేడ్చల్ జిల్లా బిజెపి కార్యాలయంలో మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం



హైదరాబాద్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో లక్ష్మీగూడ శివాజీ విగ్రహం వద్ద శ్యామా ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బద్దం బాల్ రెడ్డి, బిజెపి నాయకులు



వరంగల్ అర్బన్ జిల్లా బిజెపి కార్యాలయంలో రావు పద్మ ఆధ్వర్యంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం



వనపర్తిలో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదానం చేసిన బిజెపి నేతలు, కార్యకర్తలు



ప్రతి హిందువూ హిందూ దేశ చరిత్ర చదివి తీరాలి. – మహాత్మాగాంధీ

భావ పరివర్తన చాలదు, హృదయ పరివర్తన కావాలి. – శ్రీ దత్తోపంత్ ఠెంగ్డే

ఏకాత్మత

# ఏకాత్మ మానవ దర్శనం సరళత!

● శివరాం

బిజెపి మౌలిక సిద్ధాంతమైన ఏకాత్మ మానవ దర్శనం అంత తేలిగ్గా అర్థమయ్యే సిద్ధాంతం కాదని కొందరు అంటుంటారు. ఆస్తి హక్కు రద్దు చేసి, భూమితో సహా ప్రకృతిలోని సమస్త వనరులను ప్రభుత్వ పరం చేసి, సమ సమాజాన్ని స్థాపించాలని మార్క్సిజం చెపుతున్నట్లు ఏకాత్మ మానవ దర్శనం ప్రతిపాదించే స్పష్టమైన ఆర్థిక సిద్ధాంతం ఏమిటి? ఆధ్యాత్మిక, తాత్విక చింతన లాంటి దీన్ని ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తే మాత్రం ఎలా అమలు చేయగలదు? అనే సందేహాలను మరికొందరు వెలిబుచ్చుతుంటారు. ఈ సిద్ధాంతం అమలు కోసం తగిన విధి విధానాలను వివరించక ముందే దీనదయాళ్‌జీని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేయడంతో ఇక అంతా అగమ్య గోచరమే అని ఇలాంటి వారంతా అంతిమంగా తేలుస్తుంటారు.

భారతీయత పట్ల ఇసుమంత అవగాహన, దీనదయాళ్‌జీ వివరించి ప్రతిపాదిస్తున్న అంశాల పట్ల తగినంత విశ్వాసం కలిగిన వారికి దీనదయాళ్‌జీ బోధ సులువుగా అర్థమవుతుంది. మన ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలకు సంబంధించిన విషయాలను ప్రస్తావించినప్పుడు మినహా మిగతా చోట్ల పెద్ద వ్యాఖ్యానము, వివరణ అవసరం లేకుండానే ఆయన బోధ మనకు అవగతం అవుతుంది.

1965, ఏప్రిల్లో ముంబాయిలో జరిగిన భారతీయ జనసంఘ్ సమావేశాల్లో చేసిన ఆయన ఆంగ్ల ప్రసంగానికి సరళమైన స్వేచ్ఛానువాదం ద్వారా ఏకాత్మ మానవ దర్శనాన్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిద్దాం!

"ఏకాత్మ మానవ దర్శనం అనే అంశం మీద నా ఆలోచనలు తెలపాలని అడిగారు. మొన్న జనవరిలో విజయవాడలో జరిగిన జనసంఘ సమావేశాల్లో దీన్ని మన సిద్ధాంతంగా ఆమోదించాం. అప్పటి నుండి దీని మీద చెదురుమదురుగా చర్చలు జరుగుతున్నాయి. దీని గురించి మనం సమగ్రంగా తెలుసుకోవాల్సిఉంది.

దేశం ఆంగ్లేయుల పాలనలో నలిగిపోతున్న రోజుల్లో పరాయి పాలకులను తరిమి కొట్టి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించడం ఒకటే దేశంలోని అన్ని రాజకీయ ఉద్యమాల, పోరాటాల లక్ష్యంగా ఉండింది. కాని ఆ తరువాత స్వతంత్ర భారత్ ఎలా ఉండాలి? మనం ఏ దిశగా పురోగమించాలి? ఇలాంటివి చాలా ముఖ్యమైన ప్రశ్నలు. అప్పట్లో ఈ దిశగా ఎలాంటి ఆలోచనలు సాగలేదనడం కూడా సరికాదు. ఆ సమయంలో కూడా ఈ అంశాలను గురించి ఆలోచన చేసిన వారు కొందరున్నారు. స్వతంత్ర భారత్ గురించి తన ఆలోచనలను 'హింద్‌స్వరాజ్' అనే పుస్తకంలో గాంధీజీ స్వయంగా స్పష్టం చేశారు. అంతకన్నా ముందు లోకమాన్య తిలక్ తన 'గీతా రహస్యం' అనే పుస్తకంలో భారత పునర్నిర్మాణ తాత్విక పునాది గురించి చర్చించారు. దానితో పాటు సమకాలీన ప్రపంచంలోని వివిధ ఆలోచనా ధారల తులనాత్మక చర్చను కూడా ఈ పుస్తకంలో అందించారు. అంతేకాక కాంగ్రెస్, వివిధ రాజకీయ పక్షాలు ఈ అంశానికి సంబంధించి ఎప్పటికప్పుడు వివిధ తీర్మానాలను కూడా ఆమోదించాయి. ఇది మరింత శ్రద్ధతో చర్చించాల్సిన ప్రాముఖ్యత గలది ఐనప్పటికీ ముందు ఆంగ్లేయులను తరిమి వేయడం ఎలాగో ఆలోచించడమే అన్నింటి కన్నా ముఖ్యమని, మిగతా విషయాలు తరువాత ఆలోచించుకోవచ్చని అందరూ నమ్ముతున్న కారణంగా ఈ అంశాలకు అప్పట్లో పెద్ద ప్రాధాన్యత లభించలేదు. ఒక వంక విదేశీ పాలన కొనసాగుతుండగా ఇలాంటి ఆంతరంగిక విషయాలపై వృథా చర్చలు సరికాదని భావించినందున ఆలోచనల్లో, భావాల్లో విభేదాలున్నా వాటిని తాత్కాలికంగా పక్కన పెట్టేశారు. ఫలితంగా భావి భారతానికి సామ్యవాదం పునాది కావాలని భావించిన వారు సైతం కాంగ్రెస్ లోపలే ఉంటూ సోషలిస్టు గ్రూపుగా పనిచేశారు. అందువల్ల వారు ప్రత్యేకంగా ఒక పార్టీ పెట్టుకునే ప్రయత్నం చేయలేదు. విప్లవకారులు కూడా తమ మార్గంలో స్వతంత్రంగా పనిచేస్తుండే వారు. ఎలాగైనా సరే స్వాతంత్ర్యం పొందడమే ప్రథమ కర్తవ్యం అని అందరూ అంగీకరించారు.



స్వాతంత్ర్యం లభించగానే సహజంగా మనకు ఒక ప్రశ్న ఉదయించాల్సింది. "మనం ఇప్పుడు స్వతంత్రులమైనాం. ఏదిశగా మనం పురోగమించాలి? అని, కాని ఈ విషయమై అంత శ్రద్ధగా మనం ఆలోచించకపోవడం ఆశ్చర్యకరం. ఆఖరుకు స్వాతంత్ర్యం లభించి 17 సంవత్సరాలు గడిచాక నేటికీ మన పురోగమనానికో స్పష్టమైన దిశ నిర్ణయమైంది అని చెప్పలేని స్థితిలో ఉన్నాం!"

**వ్యాఖ్య: ఈ మాటలు దీనదయాళ్‌జీ 1965లో చెప్పినవి. ఆ తరువాత కూడా కాంగ్రెస్ పుణ్యాన దశాబ్దాల పాటు మన పురోగమనం సరైన దిశ లేకుండానే సాగింది.** ■

**స్వాతంత్ర్యం లభించగానే సహజంగా మనకు ఒక ప్రశ్న ఉదయించాల్సింది. "మనం ఇప్పుడు స్వతంత్రులమైనాం. ఏదిశగా మనం పురోగమించాలి? అని, కాని ఈ విషయమై అంత శ్రద్ధగా మనం ఆలోచించకపోవడం ఆశ్చర్యకరం. ఆఖరుకు స్వాతంత్ర్యం లభించి 17 సంవత్సరాలు గడిచాక నేటికీ మన పురోగమనానికో స్పష్టమైన దిశ నిర్ణయమైంది అని చెప్పలేని స్థితిలో ఉన్నాం!"**



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. - స్వామి వివేకానంద

స్ఫూర్తి

# గొప్ప వ్యక్తుల మధ్య పోలికలు

• తరుణ్ విజయ్

గొప్ప వ్యక్తులను పోల్చడం సరైందీ కాదు, సురక్షితమైందీ కాదు. ఒక్కో వ్యక్తిది ఒక్కో విలక్షణత. వ్యక్తుల మధ్య పోలికలు పెట్టడం సాధ్యం కాదు. గొప్ప వ్యక్తుల మధ్య ఈ విలక్షణత మరింత కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. ఒక్కో గొప్ప వ్యక్తి తనదైన శైలిలో తన వ్యక్తిత్వాన్ని రూపు దిద్దుకుంటాడు. కాని బాబూ పురుషోత్తందాస్ టాండన్, డా॥ శ్యామా ప్రసాద్ ముఖర్జీ మధ్య ఎన్నో పోలికలు కనిపిస్తాయి. నిశితంగా పరిశీలించిన కొద్ది ఆ సామ్యాలు మరింత ప్రస్ఫుటమవుతాయి. మరోరకం వారిని పత్రికలలో ప్రచారం ద్వారా, ఇతరత్రా బాకా ఊదడం ద్వారా, నాయకత్వ కళను అభ్యసించడం ద్వారా కృతకంగా గొప్పవారిని చేశారు. పరిచయం అయితే తప్ప వారిలోని డొల్లతనం కనిపించదు.

నిశితంగా పరిశీలించిన కొద్దీ వీరు చిల్లర దేవుళ్లలాగా కనిపిస్తారు. వారితో సాహచర్యం పెరిగిన కొద్దీ వారిలో తప్పులు బయట పడుతుంటాయి. మరోరకం గొప్పవారు ఊరు పేరు లేకుండానే వారు కనుమరుగవుతారు. డా॥ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పురుషోత్తందాస్ టాండన్ ఈ రెండు రకాలకూ చెందిన వారు కాదు. వారు నిజంగా గొప్పవారు. పేరు ప్రతిష్ఠలు సంపాదించిన వారు. వారి గురించి వాస్తవంగా తెలియవలసినంత తెలియదు అన్నది కూడా వాస్తవమే. వారు ఏ పదవిలో ఉన్నా రాణించారు. వాస్తవానికి వారికి ప్రతిష్ఠ ఆ పదవుల వల్ల రాలేదు. వారే ఆ పదవులకు ప్రతిష్ఠ తెచ్చారు. డా॥ ముఖర్జీ కేంద్ర మంత్రివర్గ సభ్యులుగా ఉన్నారు. కాని ప్రజలలో ఆయనకు ఉన్న ఆదరణ అంతకన్నా మహత్తరమైంది. ఆయన కర్మయోగి.

పురుషోత్తం దాస్ టాండన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయినప్పుడు ఆ పదవికి గొప్ప కీర్తి సముపార్జించి పెట్టారు. ప్రస్తుతం ఆ పదవి చేపట్టడానికి ఎవరూ ఆసక్తి కనబరచడం లేదు. టాండన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆ పదవికి తీవ్ర పోటీ జరిగింది. కాని టాండన్ విజయం సాధించి కాంగ్రెస్‌లో తనకు ఎక్కువ ఆదరణ ఉందని నిరూపించారు. ఆయన ఆ పదవిని వదిలినప్పుడు ఆ పదవికే వన్నె తెచ్చారన్న కీర్తి సంపాదించారు. నిజమైన కర్మయోగిలా ఆయన ఏ బంధమూ లేకుండా తన శక్తి కొద్దీ ప్రయత్నించారు. ఆ పదవిని వదిలి పెట్టినప్పుడు దానితో తనకేమీ సంబంధం లేనట్టుగా త్యజించారు. టాండన్ ఉత్తరప్రదేశ్ శాసన సభ స్పీకర్‌గా పని చేసినప్పుడు చాలా మంచి పేరు సంపాదించుకున్నారు. కాని మాజీ స్పీకర్‌గా ఆయన మరింత పేరు సంపాదించారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన గొప్పవాడు అనిపించుకున్నారు, కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజీనామా చేసిన తర్వాత మరింత గొప్పవాడనిపించుకున్నారు. టాండన్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ సంస్కృతిని, మర్యాదను పరిరక్షించడానికి పాటుపడ్డారు. కాని కొంత మంది ఈ సంస్కృతిని నాశనం చేయడానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నాలను టాండన్, ముఖర్జీ కూడా వ్యతిరేకించారు. ఒకరు కాంగ్రెస్‌లో ఉంటూ ఈ పని చేస్తే మరొకరు కాంగ్రెస్ వెలుపలి నుంచి చేశారు. ముందు హిందూ మహాసభలో ఉంటూ, ఆ తర్వాత మారిన పరిస్థితుల వల్ల జనసంఘ్‌లో ఉంటూ ముఖర్జీ భారతీయ సంస్కృతిని 'మిశ్రమ సంస్కృతి' ప్రబోధకులు నాశనం చేయడాన్ని గట్టిగా వ్యతిరేకించారు.

టాండన్ హిందీ కోసం పాటుబడడంపై అనేక అపోహలు ఉన్నాయి. ముఖ్యంగా హిందీ మాట్లాడని వారిలో ఈ అపోహలు మరింత ఎక్కువగా ఉండేవి. ప్రాంతీయ భాషల స్థానంలో హిందీని రుద్దుతున్నారు అన్న అభిప్రాయం ఉండేది. వాస్తవానికి అది హిందీకి, ప్రాంతీయ భాషలకు మధ్య ఘర్షణ కాదు. హిందీకి హిందుస్థానీకి, భారతీయ భాషలకు, ఇంగ్లీషుకు మధ్యన ఉన్న ఘర్షణ. ఇంగ్లీషును సమర్థించే వారు అది దేశమంతా తెలిసిన భాష అన్న తప్పుడు అభిప్రాయంతో ఉన్నారు. ఇంగ్లీషు ప్రాంతీయ భాషల ఎదుగుదలకు ఆటంకం కాదని భావించారు. ఇంగ్లీషు కన్నా భారతీయ భాషలు మాట్లాడే వారు చాలా ఎక్కువ. భారతీయ భాషలు దమ్మున్నవి, సుసంపన్నమైనవి. ఇంగ్లీషు అంతర్థానం కావడం ఆలస్యమైతే కావొచ్చు కాని బ్రిటిష్ వారు ఈ దేశం వదిలి వెళ్లినప్పుడే ఆ భాషకు రోజులు దగ్గర పడ్డాయి.

అసలు సమస్యంతా హిందీకి, హిందుస్థానీకి మధ్య ఉంది. హిందుస్థానీ అనే భాష ఎన్నడూ లేదు, ఇప్పుడూ లేదు. అది కొన్ని వర్గాల వారిని సంతృప్తి పరచడానికి ప్రోత్సహించింది. వేర్పాటువాదులతో రాజీ పడడానికి ఉద్దేశించింది. ఈ వేర్పాటువాదమే పాకిస్థాన్ అవతరణకు దారి తీసింది. భాష కేవలం విషయ ప్రసార మాధ్యమం మాత్రమే కాదు. అది ప్రజల జీవన విలువలకు సంబంధించింది. ఈ దృష్టితో చూస్తే భారతీయ భాషలన్ని సంస్కృతిని విడనాడకుండా వినియోగించదగినవే.

ఇంతకీ హిందుస్థానీ అంటే ఏమిటి? అది స్పానిష్ లాంటి కృతకమైన భాష. భారతీయులందరూ మాట్లాడేది కాదు. కేవలం ఉత్తరాది వారే మాట్లాడేది. ఆ భాషలో అరబీ, పర్షియన్ పదాజాలం ఎక్కువ. అలాంటి భాషను ప్రజల మీద రుద్దాలని చూస్తే ఇంగ్లీషును రుద్దడానికి చేసే ప్రయత్నం లాగే ఉంటుంది. అది హిందీ మాట్లాడే చాలా మందికి, హిందీ మాట్లాడని వారందరికీ అర్థం కాని గ్రీకు, లాటిన్ భాషల్లాగే మిగిలిపోతుంది. అదీగాక అది భారతీయ సంస్కృతిని నాశనం చేయడానికి జరుగుతున్న ప్రయత్నంలో భాగం. కాని హిందీని వాడడానికి ప్రయత్నం చేస్తే ఇతర భారతీయ భాషల మీద ప్రభావం చూపదు. ఎందుకంటే భారతీయ భాషలన్నీ ఒకే సంస్కృతికి చెందినవి. అది నెమ్మది నెమ్మదిగా ఇతర భాషలను నాశనం చేయడమే అవుతుంది. మిశ్రమ సంస్కృతిని సమర్థించే వారు మరాఠీ, బెంగాలీ, కన్నడ, తమిళ భాషల్లో కూడా అరబిక్, పర్షియన్ పదజాలం ఉండాలని అడగరా? హిందుస్థానీ లాగా రెండు లిపుల్లో రాయాలని కోరరా? టాండన్ ఒకే సంస్కృతిని నమ్మిన వారు గనకే హిందీ పక్షాన నిలబడ్డారు. హిందీ కోసం పాటు పడడం అంటే భారతీయ భాషలన్నింటి కోసం పాటుబడడం.

ప్రస్తుతం ఆ మహత్తర లక్ష్యం కోసం పోరాడిన వారు మన మధ్య లేరు. కానీ ఈ పోరాటం ఆగకుండా చూడడం మన కర్తవ్యం. మన సంస్కృతి, వారసత్వం అంతరించి పోకుండా ఉండడానికి పోరాడడానికి అనువైన సంస్థను డా॥ శ్యామా ప్రసాద్ ముఖర్జీ మనకు వదిలి వెళ్లారు. దురదృష్టవశాత్తు ఈ విపరీత ధోరణులకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే ఉంటూ పోరాడిన టాండన్ అలాంటి సంస్థను నెలకొల్ప లేదు. హిందీ కోసం, భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం టాండన్ చేసిన కృషి వృథా కాకుండా చూడడమే ఆయనకు మనం అర్పించగలిగిన నివాళి. జనం ఏకమై టాండన్ కొనసాగించిన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ■

సంస్మరణ

# విద్యావ్యాప్తికి స్వామి వివేకానంద కృషి



సన్యాసం తీసుకోక ముందు స్వామీ వివేకానంద పేరు నరేంద్రనాథ్ దత్త. ఆయన 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించారు. ఆయన తండ్రి విశ్వనాథ్ దత్త పేరుమోసిన న్యాయవాది. ఆయనకు అనేక అంశాలపై ఆసక్తి ఉండేది. తల్లి భువనేశ్వరీ దేవికి భక్తి ఎక్కువ. ఆమెది బలమైన వ్యక్తిత్వం. సర్వ సద్గుణ సంపన్నురాలు. సంగీతం, వ్యాయామ కళలు, చదువులో నరేంద్ర మేటి అనిపించుకున్నాడు. కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడు అయ్యే నాటికి నరేంద్రకు అనేక అంశాలపై, ముఖ్యంగా పశ్చిమ దేశాల తత్వశాస్త్రాలు, చరిత్రపై అమోఘమైన పట్టు ఉండేది. ఆయన ఒక యోగికి ఉండే స్ఫూర్తితో జన్మించారు. చిన్న నాటి నుంచే ధ్యానం చేసే వారు. కొంత కాలంతో బ్రహ్మ సమాజోద్యమంతో సంబంధం ఉండేది.

ఆయన దేశమంతటా పర్యటించినప్పుడు పేదరికం, వెనుకబాటుతనంలో మునిగిపోయిన సామాన్యుల కష్టాలను గమనించారు. సామాన్య జనాన్ని విస్మరించినందువల్లే భారత్ దిగజారిందని మొట్టమొదట గుర్తించింది స్వామీ వివేకానంద. ఆకలితో అలమటిస్తున్న అసంఖ్యాక ప్రజానీకానికి ఆహారం అందించడం, కనీస అవసరాలు తీర్చాల్సిన అవసరం ఉందని గుర్తించారు. ప్రజలు పేదరికం నుంచి బయట పడడానికి వారికి మెరుగైన వ్యవసాయ విధానం, గ్రామీణ పరిశ్రమలు మొదలైన వాటి గురించి తెలియజెప్పాలని వివేకానంద భావించేవారు. ఈ సందర్భంలోనే పేదరికానికి అసలు కారణం ఏమిటో ఆయన గ్రహించారు. ఆయన సమకాలీన సంఘ సంస్కర్తలు ఈ అంశాన్ని గుర్తించలేదు. శతాబ్దాలుగా అణగారిపోయి ఉన్నందువల్ల అట్టడుగున ఉన్నవారు తమ జీవితం బాగుపడుతుందన్న నమ్మకం కోల్పోయారని వివేకానంద భావించారు. ముందు వారికి విశ్వాసం కలిగించాలని ఆయన భావించారు. దీనికి వారికి కావాల్సింది స్ఫూర్తిదాయకమైన సందేశం. ఆత్మ అన్న భావనలో ఈ సందేశం ఉందని స్వామీజీ భావించారు. ఇదే ప్రాచీన భారతీయ తాత్వికత. పేదరికంలో ఉన్నప్పటికీ ప్రజలలో మతం మీద విశ్వాసం ఉందని, కాని వారికి జీవితాన్నిచ్చే, వేదాంత సూత్రాల గురించి ఎవరూ చెప్పలేదని, దాన్ని జీవితానికి ఎలా వర్తింపచేయాలో చెప్పలేదని వివేకానంద అభిప్రాయపడ్డారు. అందువల్ల జన సామాన్యానికి రెండు రకాల జ్ఞానం అవసరం అనుకున్నారు. వారి ఆర్థిక స్థితిగతులు మెరుగు పడడానికి లౌకిక జ్ఞానం, వారికి తమ మీద తమకు విశ్వాసం కల్పించడానికి ఆధ్యాత్మిక జ్ఞానం అవసరమని ఆయన భావించారు. దాని వల్ల వారి నైతిక స్థైర్యం పెరుగుతుందనుకున్నారు. ఈ రెండు అంశాలను ప్రజలకు తెలియ జేయడం ఎలా అన్నది ఆ తర్వాతి ప్రశ్న. దీనికి మార్గం విద్య అందించడమేనని వివేకానంద భావిం చారు. విద్యావ్యాప్తికి కృషి చేయాలని వివేకానందకు అర్థ మైంది. మహిళలకు కూడా విద్య అవస రమని దీనికోసం ఒక సమర్థవంతమైన సంస్థ అవసరమని ఆయన భావించారు. అత్యంత పేదలకు, అణగారిన వర్గాల వారికి విద్యనందించే వ్యవస్థ అవసరం అని ఆయన చెప్పారు. అందుకే కొద్ది సంవత్సరాల తర్వాత రామకృష్ణ మిషన్ ప్రారంభించారు. 1987 మే 1న ఆయన రామకృష్ణ మిషన్ ప్రారంభించారు. ఈ వ్యవస్థలో సన్యాసులు, సామాన్య జనం కలిసి వేదాంతాన్ని ప్రచారం చేస్తారు. ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గ్రామీణాభివృద్ధి కేంద్రాల ద్వారా ప్రజలకు సేవ చేస్తారు. అలాగే భూకంప, తుపాన్ల, ఇతర ప్రకృతి విపత్తుల బారిన పడిన వారికి పునరావాసం కల్పిస్తారు.

1902 జూలై 4న ఆయన త్వరగా నిద్ర లేచారు. బేలూరు మఠానికి వెళ్లి మూడు గంటల పాటు ధ్యానం చేశారు. శుక్ల యజుర్వేదం, సంస్కృత వ్యాకరణం, యోగ సూత్రాలు, తత్వశాస్త్రం గురించి విద్యార్థులకు బోధించారు. ఆ తర్వాత రామకృష్ణ మఠంలో వైదిక కళాశాల ఏర్పాటుపై తన సహచరులతో చర్చించారు. సాయంత్రం ఏడు గంటలకు వివేకానంద తన గదిలోకి వెళ్లారు. తనకు ఎవరూ భంగం కలిగించకూడదని చెప్పారు. రాత్రి 9.10 నిమిషాలకు ధ్యానం చేస్తూనే ఆయన మహా సమాధిలోకి వెళ్లి పోయారు.

–జనసందేశ్ ప్రతినిధి

## కేంద్రమంత్రి పరామర్శ



ఇటీవల మృతి చెందిన హైదరాబాద్ చప్పల్ బజార్‌కు చెందిన బిజెపి నేత పరశురాం యాదవ్ కుటుంబ సభ్యులను కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు జూన్ 25న పరామర్శించారు. వారికి సంతాపం ప్రకటించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పరశు రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకయ్య నాయుడుతో పాటు బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు తదితరులు ఉన్నారు.

వర్తమానం

# ఉత్సాహంగా అమిత్ షా రాయపూర్ పర్యటన



బిజెపి అధ్యక్షుడు అమిత్ షా చేపట్టిన 110 రోజుల పర్యటనలో భాగంగా జూన్ 8న ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ చేరుకు న్నారు. వచ్చే సంవత్సరం ఛత్తీస్‌గఢ్ శాసనసభ, 2019 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పార్టీ ఎజెండాను పటిష్ఠపర్చేందుకు బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, పదాధికారులతో చర్చించారు. మూడు రోజులపాటు రాయపూర్‌లో బస చేసిన అమిత్ షా గిరౌద్‌పురిధాంలో ప్రార్థనలు చేశారు. ఇది గిరిజన తెగకు చెందిన సత్నామీల పుణ్య క్షేత్రం. వీరు బలోదా బాజార్ జిల్లాలో ఎక్కువగా ఉంటారు. అదే ప్రాంతంలో ఉన్న స్వాతంత్ర్య పోరాట యోధుడు వీర్‌నారాయణ్ సింగ్ జన్మస్థలమైన సోనాఖాన్ గ్రామాన్ని కూడా షా సందర్శించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి డా॥ రమణ్ సింగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ధర్మలాల్ కౌషిక్, ఇతర సీనియర్ నాయకులు, రాష్ట్ర మంత్రులు కూడా అమిత్ షా వెంట ఉన్నారు.

గిరౌద్‌పురి రాష్ట్ర రాజధానికి 130కి.మీ. దూరంలో ఉంది. అది సత్నామీల నాయకుడు, సంఘ సంస్కర్త గురు ఘాసీదాస్ బాబా జన్మస్థలం కూడా. ఈ పుణ్యక్షేత్రంలో 253 అడుగుల జైత్ఖాం నెలకొల్పారు. ఇది దేశంలోని అత్యంత ఎత్తైన కాంక్రీటు నిర్మాణంగా చెప్పారు. అమిత్ షా గిరౌద్‌పురి క్షేత్రంలో ప్రార్థనలు చేసి, సత్నామి పెద్దలను కలుసుకున్నారు. ఘాసిదాస్ బాబా జన్మ స్థలంలో నిర్మించిన జైత్ఖాం సత్యం, అహింస, దాతృత్వాన్ని చాటి చెప్తోందని అమిత్ షా అన్నారు. తర్వాత ఆయన సోనాఖాన్ వెళ్లి అక్కడ ప్రసంగించారు. "సోనాఖాన్ వీరభూమి. ప్రతి దేశభక్తుడికి పవిత్ర స్థలం. స్వాతంత్ర్య యోధుడు వీర్‌నారాయన్ సింగ్ జన్మించిన ఈ ప్రాంతాన్ని సందర్శించడం నా అదృష్టం. 1857లో సింగ్ స్వాతంత్ర్య సంగ్రామంలో చాలా కీలక పాత్ర పోషించారు. దేశం మీద ఆయనకు ఉన్న భక్తి, పేదలపై ఆయన చూపిన కరుణ మానవాళికంతటికీ స్ఫూర్తి దాయకమైంది" అని అమిత్ షా కొనియాడారు. అంతకుముందు అమిత్ షా రాయపూర్‌లో స్థానిక మేధావులు, ప్రజాభిప్రాయాన్ని మలిచేవారు, పత్రికా రచయితలతో మాట్లాడారు. ఈ సందర్భంగానే బిజెపి కేవలం రాజకీయ పార్టీ కాదు. అది ఒక సైద్ధాంతిక ఉద్యమం అని అమిత్ షా అన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**

# బిజెపితోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా జూన్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు మహారాష్ట్రలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముంబైలో కార్యకర్తలతో వరసగా సమావేశాలు నిర్వహించారు. బిజెపికి మిత్రపక్షాలైన రిపబ్లికన్ పార్టీ(ఎ), రాష్ట్రీయ సమాజ్ పార్టీ, శివసంగం పార్టీ, స్వాభిమాని షేట్కారి సంఘటన, శివసేన నాయకులతో మాట్లాడారు. వివిధ బృందాలతో మాట్లాడినప్పుడు మోదీ ప్రభుత్వ విధానాలను, మూడేళ్లగా సాధించిన విజయాలను వివరించారు. పర్యటన చివరి రోజున అమిత్ షా పౌర సమాజ బృందాలను, ప్రముఖులను కలుసుకున్నారు. బహుళ రాజకీయ పార్టీలు ఉండే వ్యవస్థలో ఏ పార్టీ పనితీరునైనా ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం, విధానాలు, అధికారంలోకి వచ్చిన తర్వాత పనితీరు అనే మూడు అంశాల ఆధారంగా అంచనా వేయాలని షా చెప్పారు. "చిన్నా, పెద్ద పార్టీలు కలిసి దేశంలో 1650 రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క బిజెపిలో మాత్రమే అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది. అంతర్గత ప్రజాస్వామ్యం లేని పార్టీలు దేశ




ప్రజాస్వామ్య ఆచార వ్యవహారాలను పరిరక్షించలేవు. ఎమర్జెన్సీ లాంటి పరిస్థితులు కేవలం ఉత్తర్వుల వల్ల రావు. ఆ పార్టీ నాయకుల మానసిక ధోరణుల వల్ల వస్తాయి" అని అమిత్ షా అన్నారు.

బిజెపి చేతలను, లక్ష్య సాధనను, అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి పాటుపడుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్‌లో ఇతర పార్టీలలో కొనసాగుతున్న వంశపారంపర్య విధానాలను ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. "బిజెపి అధ్యక్షుడు కావడానికి మీరు ఒక ప్రత్యేక కుటుంబంలో పుట్టక్కర్లేదు. ఒక ప్రత్యేక కులానికి చెందిన వారు కానక్కర లేదు" అని అమిత్ షా అన్నారు. దేశాన్ని కాపాడాలంటే అంతర్గత ప్రజాస్వామ్యం ఉన్న పార్టీని ఎన్నుకోవాలని చెప్పారు. కాంగ్రెస్‌కు ఏ సూత్రాలు లేవని, విభిన్న సిద్ధాంతాలు ఉన్న వ్యక్తులు స్వాతంత్ర్యం కోసం పోరాడారని తెలియజేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ అధికారంలో కొనసాగడానికే ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు.

ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, కేంద్ర రైల్వే మంత్రి సురేశ్ ప్రభు, కేంద్ర ఇంధన వనరుల శాఖ మంత్రి పీయూష్ గోయల్, బిజెపి మహారాష్ట్ర అధ్యక్షుడు రావూ సాహేబ్ దాన్వే కూడా అమిత్ షాతో పాటు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. ముంబైలో వివిధ మౌలిక సదుపాయాల పథకాలను అమలు చేసినందుకు అమిత్ షా ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌ను కొనియాడారు.

ముంబై చేరుకోగానే ఆయన నేరుగా శివాజీ పార్కుకు వెళ్లి మరాఠా యోధుడు వీర శివాజీ, వీర సావర్కర్, శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రేకు నివాళులు అర్పించారు. ఆ తర్వాత చైతన్య భూమికి వెళ్లి అంబేద్కర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. కళాకారులను, నటులను, 19 బిజెపి అనుబంధ సంఘాల ప్రతినిధులను కూడా అమిత్ షా కలిశారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



జూన్ 25న ఎమెర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా మహబూబ్ నగర్‌లో నాటి ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన యోధులను బిజెపి నేతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



జూన్ 26న ఎమెర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా వరంగల్ అర్బన్ జిల్లాలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ నేతృత్వంలో బిజెపి నేతలు నాటి ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన యోధులను సన్మానించారు.



జూన్ 26న ఎమెర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా నిజామాబాద్‌లో పల్లె గంగా రెడ్డి ఆధ్వర్యంలో నాటి ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన యోధులను బిజెపి నేతలు సన్మానించారు.



జూన్ 26న ఎమెర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా నల్గొండలో నూకల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నాటి ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన యోధులను బిజెపి నేతలు సన్మానించారు.



విస్తార్ యోజనలో భాగంగా బీరంగూడలో బిజెపి నేతల ఇంటింటి ప్రచారం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.వి.వి.గిరి తదితరులు పాల్గొన్నారు.



దిండి మండలంలో బీజేవైఎం కార్యవిస్తార యోజనలో భాగంగా ఇంటింటి ప్రచారం



బడంగ్‌పేట్ నగర పంచాయితీ పరిధిలో సమస్యలను పరిష్కారించాలని కోరుతూ బిజెపి నేతలు జూన్ 24న ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయితీ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.



జూన్ 25న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అమెరికా న్యూజెర్సీలో ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బిజెపి ఆధ్వర్యంలో యోగాసనాలు.




జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. – స్వామి వివేకానంద



# అట్టహాసంగా రామ్‌నాథ్ కోవింద్ నామినేషన్

ఎన్డీఏ రాష్ట్రపతి అభ్యర్థిగా రామ్‌నాథ్ కోవింద్ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో సహా 43 మంది ఎన్డీఏ ప్రముఖుల సమక్షంలో జూన్ 23న మధ్యాహ్నం 12 గంటలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన లోక్‌సభ సెక్రటరీ జనరల్ అనూప్ మిశ్రాకు మూడు సెట్ల నామినేషన్లు సమర్పించారు. ప్రధాని మోదీ, బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్‌షా, పార్టీ సీనియర్ నేతలు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీ, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు ప్రకాశ్ సింగ్ బాదల్, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు రామ్‌నాథ్ కోవింద్‌ను ఊరేగింపుగా తోడ్కొని వచ్చి నామినేషన్ ఘట్టానికి కొత్త శోభను తీసుకొచ్చారు.

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, కేసీఆర్, తమిళనాడు ముఖ్యమంత్రి పళినిసామి, మాజీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్ (యూపీ), శివరాజ్‌సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్), దేవేంద్ర ఫడణవీస్ (మహారాష్ట్ర), వసుంధరా రాజే (రాజస్థాన్), రమణ్‌సింగ్ (ఛత్తీస్‌గఢ్), విజయ్ రూపాణి (గుజరాత్), శర్బానంద్ సోనోవాల్ (అసోం)లు ప్రధాని రాకకు ముందే అక్కడకు చేరుకున్నారు. బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా.. రాష్ట్రపతి అభ్యర్థి రామ్‌నాథ్ కోవింద్‌ను తోడ్కొని వచ్చారు. అనంతరం ప్రధాని మోదీ ఆ ప్రాంగణానికి చేరుకొని అక్కడే నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. ఆ తర్వాత వారంతా కలిసికట్టుగా ఊరేగింపు తరహాలో సెక్రటరీ జనరల్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ప్రధాని మోదీ, హోంమంత్రి రాజ్‌నాథ్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్, బిజెపి అధ్యక్షుడు అమిత్ షా, అరుణ్ జైట్లీలు సంతకాలుచేసిన మూడు సెట్ల నామినేషన్లను సమర్పించారు. ప్రతిసెట్‌పై 60 మంది ప్రతిపాదిస్తూ, 60 మంది బలపరుస్తూ సంతకాలు చేశారు. బిజూ జనతాదళ్ పార్టీ తరపున ఆ పార్టీ ఉపాధ్యక్షుడు, ఒడిశా కేబినెట్ మంత్రి సూర్యనారాయణ మహాపాత్ర నామినేషన్ ఘట్టానికి హాజరయ్యారు. నామినేషన్ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి విశాఖ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజులు పాల్గొన్నారు.



"నేను ఇప్పుడు ఏ పార్టీకీ చెందిన వ్యక్తిని కాదు. రాష్ట్రపతి పదవి రాజకీయాలకతీతం. నా అభ్యర్థిత్వానికి మద్దతు పలికిన వారందరికీ ధన్యవాదాలు. రాష్ట్రపతి భవన్ గౌరవాన్ని కొనసాగించడానికి నావంతు ప్రయత్నం చేస్తా"

–రామ్ నాథ్ కోవింద్



## హైదరాబాద్‌లో ప్రచారం

రాష్ట్రపతి ఎన్నికల ప్రచారంలో భాగంగా రామ్‌నాథ్ కోవింద్ జూలై 4న హైదరాబాద్ వచ్చారు. రామ్‌నాథ్ కోవింద్‌కు బిజెపి నేతలు ఘన స్వాగతం పలికారు. బిజెపి నాయకులతో పాటు వైసీపీ, టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులతో ఆయన విడివిడిగా సమావేశమయ్యారు.

–జనసందేశ్ ప్రతినిధి

# మార్పు మంచిదే



దేశం మారుతోంది. బ్రిటిషర్ల బలవంతాన రుద్దిన సంప్రదాయాలను భారతీయులు వదిలించుకుంటున్నారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకే పెద్దపీట వేస్తున్నారు. మన సంప్రదాయాల్లోని గొప్పతనాన్ని గుర్తిస్తున్నారు. ఈ మార్పును తీసుకురావడంలో యువతరమే ముందుం టుంది.

యూనివర్సిటీల్లో పట్టానందించే కాన్వొకేషన్ సెరమనీ అంటే విద్యార్థులు పొడవాటి నలుపురంగు కోటు ధరించి, టోపి పెట్టుకొని సర్టిఫికేట్లు తీసుకుంటారు. ఇది మన సంప్రదాయం కాదు. బ్రిటిషర్లు తరతరాలుగా మనకు అంటగట్టిన ట్రెడిషన్. భారతదేశంలో పురాతన కాలం నుంచే విశ్వవిద్యాలయాలున్నప్పటికీ... బ్రిటిషర్లే మనకు యూనివర్సిటీలను పరిచయం చేశారు అన్న చందంగా వారి సంప్రదాయాన్నే మనపై రుద్దారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా మనం ఆ అరువు తెచ్చుకున్న సంప్రదాయాన్ని వదిలించుకోలేకపోయాం. కానీ నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక దేశంలో మార్పు కనిపిస్తుంది. అరువు తెచ్చుకున్న సంప్రదాయానికి విద్యార్థులు మంగళం పాడుతున్నారు. పట్టా ప్రదానోత్సవానికి భారతీయ సంప్రదాయ దుస్తుల్లోనే హాజరయ్యేందుకే విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. అలానే పట్టాలను తీసుకుంటున్నారు. ఐఐటీల్లో ప్రారంభమైన ఈ ట్రెండ్ క్రమంగా ఇతర విద్యాసంస్థల్లోనూ వ్యాపిస్తుంది. విద్యార్థులు భారతీయ సంప్రదాయ దుస్తుల్లో పట్టా ప్రదానోత్సవాలకు హాజరవడం దేశం మారుతుందనడానికి సంకేతం.

# హరిహర శర్మ ఇకలేరు



ప్రముఖ విద్యావేత్త, కేశవ మెమోరియల్ విద్యాసంస్థల ట్రస్ట్ కార్యదర్శి తుమ్మలపల్లి హరిహర శర్మ జూన్ 29న అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఎంతోమంది జాతీయవాదులను, దేశభక్తులను తయారు చేశారు. తెలుగు రాష్ట్రాలలో జర్నలిస్టులను తయారు చేయడానికి 'రచన జర్నలిజం కళాశాల'ను ఏర్పాటు చేయడంలో ఆయన కృషి ఎనలేనిది.

హరిహర శర్మ బాల్యంలో ఆరెస్సెస్‌లో చేరారు. అఖిల భారత విద్యార్థి పరిషత్‌లో రాష్ట్ర అధ్యక్షుని నుంచి జాతీయ ఉపాధ్యక్షుడు వరకు అనేక బాధ్యతలు నిర్వర్తించారు. అనేక పత్రికలకు సంపాదకులుగా, విజయనగర్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌కు ప్రిన్సిపల్‌గా సుదీర్ఘకాలం పనిచేశారు. సిద్ధాంతం కోసం ఎలాంటి స్వార్థం లేకుండా ఊపిరి ఉన్నంత వరకు పనిచేశారు. ఆయన మరణం జాతీయవాదులకు, విద్యార్థి లోకానికి, పత్రికా లోకానికి తీరనిలోటు. హరిహర శర్మ కుటుంబ సభ్యులకు సంతాపం, ప్రగాఢ సానుభూతిని బిజెపి తెలియజేసింది.

# విదేశాల్లో భారత సుగంధ ద్రవ్యాలు



ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆహార భద్రతా నియమాలను అమలు చేస్తున్న దశలో మన దేశం నుంచి సుగంధ ద్రవ్యాల ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. 2016-17లో 9,47,790 టన్నుల బరువు, రూ.17,664.61 కోట్ల విలువగల మసాలా దినుసులు ఎగుమతి అయ్యాయి. వీటికి అంతర్జాతీయంగా మంచి గిరాకీతో పాటు తీవ్రమైన పోటీ కూడా ఉంది. ఈ దినుసుల ఎగుమతి 12 శాతం పెరిగింది. అటు మన మిరపకాయలకు విదేశాల్లో మంచి డిమాండ్ కనిపించింది. రూ.5,070 కోట్ల విలువ గల 4,00,250 టన్నుల మిర్చి ఎగుమతి చేయగలిగాం. అంటే మిర్చి ఎగుమతులు 15 శాతం పెరిగాయి. విలువను బట్టి చూస్తే 27 శాతం వృద్ధి నమోదైంది. మిర్చి తర్వాత అధికంగా ఎగుమతైన సుగంధ ద్రవ్యం జిలకర. ఈ దినుసు ఎగుమతులు పరిణామంలో 22 శాతం, విలువలో 28 శాతం పెరిగాయి. 1,19,000 టన్నుల జిలకర ఎగుమతైంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భారత సుగంధ ద్రవ్యాల బోర్డు తీసుకున్న చర్యల వల్ల నాణ్యమైన సరుకు ఎగుమతి చేయడానికి వీలైంది. సుగంధ ద్రవ్యాల ఎగుమతిలో మన దేశం గత రికార్డులను అధిగమించింది. ఆహార పదార్థాల దిగుమతిపై అనేక దేశాలు కచ్చితమైన ప్రమాణాలు పాటిస్తున్నప్పటికీ మన దేశం ఎగుమతులు పెంచుకోగలిగిందని సుగంధ ద్రవ్యాల బోర్డు ఛైర్మన్ డా॥ ఎ.జయతిలక్ అన్నారు. పసుపునకు గిరాకీ చాలా ఎక్కువగా ఉంది. ఔషధ తయారీ రంగం దీన్ని ఎక్కువగా వాడుతోంది. అందుకే 1,16,500 టన్నుల పసుపు ఎగుమతి అయింది. పెద్ద జిలకర లేదా సోపు ఎగుమతి గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం బాగా పెరిగింది. సోపు ఎగుమతి పరిమాణంలో 129 శాతం, విలువలో 79 శాతం పెరిగింది.



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. - గాంధీ




# పెరుగుతున్న ప్రజాదరణే మోదీ పనితీరుకు అద్దం




**పి. మురళీధర్ రావు**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి


నరేంద్రమోదీ ప్రభుత్వం మూడేళ్లు పూర్తిచేసుకుంది. విశేషమైన ప్రజా మద్దతుతో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రజల నమ్మకాన్ని, వారి మద్దతును నిలుపుకోవడంలో సఫలమయ్యారు. ప్రభంజనంలాంటి మెజార్టీతో అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆకర్షణ మెల్లమెల్లగా తగ్గడం సహజం. కానీ ఈ సూత్రానికి భిన్నంగా నరేంద్రమోదీ ప్రజల మద్దతు, విశ్వాసాన్ని చెక్కుచెదరకుండా నిలబెట్టుకున్నారు.

ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో వెల్లడైన ఫలితాలు మోదీ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనం. ప్రభుత్వం పనితీరు కారణంగా దక్షిణ, తూర్పు భారతంలోనూ బిజెపి బలం పుంజుకుంటోంది. బిజెపి బలహీనంగా ఉన్న ఈ రాష్ట్రాల్లో సైతం క్రమంగా ప్రజల మద్దతు లభిస్తోంది. ఒక దేశం–ఒక పన్ను నినాదంతో జిఎస్టీని అమల్లోకి తీసుకురావడం ఈ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయం. ఈ సమాఖ్య వ్యవస్థలో అన్ని రాష్ట్రాలను ఒప్పించి జిఎస్టీపై ఏకాభిప్రాయం తీసుకురావడం, లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లు పాస్ కావడం ఇవన్నీ చరిత్రాత్మకం. ఆర్థిక సంస్కరణల్లో జిఎస్టీ ఒక విప్లవం. దీని కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ, పన్నుల వ్యవస్థ ప్రగతి పథంలోకి వెళుతుంది. వినియోగదారులు, వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది.

ఈ మూడేళ్లలో ప్రభుత్వ పనితీరు, పని సంస్కృతి ఎంతో మెరుగైంది. బలహీన వర్గాలు ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న నిరీక్షణ ఫలించింది. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకువచ్చి వారి ఆశలను నెరవేర్చింది. కాంగ్రెస్ దీనిని వ్యతిరేకించినా బిజెపి బీసీ వర్గాలకు న్యాయం చేసింది. ఈ ప్రభుత్వం జన్‌ధన్ యోజన, ముద్రయోజన, జాతీయ వ్యవసాయ మార్కెట్లు, ఫసల్ బీమా యోజన, అందరికీ ఇళ్లు, భేటీ బచావ్ – భేటీ పడావో, ఉజ్వల యోజన కింద పేదలకు వంటగ్యాస్ వంటి అనేక పథకాలు అమలు చేస్తోంది. పేదలకు తక్కువ ధరకే మందులు అందించేందుకు జనఔషధి స్టోర్లను ప్రభుత్వం నడుపుతోంది.

దేశ చరిత్రలో ఎప్పుడూలేని విధంగా మూడేళ్ల కాలంలోనే సంక్షేమ రాజ్య వ్యవస్థను బలోపేతం చేసింది. కేవలం పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన దృష్టి సారించడమే ప్రధాన అంశంగా కాకుండా, పేదల సంక్షేమంపై అంతకంటే ఎక్కువ దృష్టి పెట్టింది. వ్యవసాయం ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు చాలా సంవత్సరాలుగా కష్టాల్లో ఉన్నారు. రైతాంగం పరిస్థితి బాగాలేకుంటే దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు తీసుకురావడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని గమనించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేయాలనే లక్ష్యాన్ని


**పెద్దనోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందన్నా, అలాంటిదేమీ జరగలేదు. మోదీ ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగానే ఇది సాధ్యమైంది. ఇక ఇప్పుడు జిఎస్టీ అమల్లోకి రానుంది. దీని వల్ల మనదేశ జిడిపిలో రెండు శాతం వృద్ధి ఉంటుందని ప్రపంచ ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి.**


నిర్దేశించుకున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలను భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. వ్యవసాయరంగాన్ని మెరుగు పరిచేందుకు భూసార పరీక్ష కార్డులు, ఫసల్ బీమా యోజన పథకాలను తీసుకువచ్చారు. వ్యవసాయరంగానికి అతిముఖ్యమైన నీటి పారుదల, సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టులపై మోదీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. నీటిపారుదల ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తికావడానికి నాబార్డు నుంచి లక్షల కోట్ల రూపాయలు అందుబాటులో ఉంచి నిధులకు లోటు లేకుండాచూస్తోంది.

పెద్దనోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందన్నా, అలాంటిదేమీ జరగలేదు. మోదీ ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగానే ఇది సాధ్యమైంది. ఇక ఇప్పుడు జిఎస్టీ అమల్లోకి రానుంది. దీని వల్ల మనదేశ జిడిపిలో రెండు శాతం వృద్ధి ఉంటుందని ప్రపంచ ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ సుదీర్ఘకాలం ధృడంగా నిలబడేటట్లు చేయగలిగారు.

గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తేవి. కానీ మోదీ హయాంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఆ విషయం మాట్లాడాల్సిన పరిస్థితే తలెత్తలేదు. పారదర్శకంగా, నిర్ణీత ఫార్ములా మేరకు ఆయా రాష్ట్రాలకు నిధులు మంజూరవుతున్నాయి. అది స్మార్ట్‌సిటీ ర్యాంకింగ్స్ విషయంగానీ, ఇతర బడ్జెట్ విషయంలోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తోంది. దీని ద్వారా దేశానికి సరైన దశ, దిశను చూపుతున్నారు. ఈ మూడేళ్లలో ప్రపంచంలో భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు మరింత ఇనుమడించాయి. ప్రధానమంత్రి, ఇతర మంత్రుల పర్యటనల ద్వారా ఆయా దేశాలతో సంబంధబాంధవ్యాలు మెరుగవుతున్నాయి.

ఇప్పటి వరకు ఏ ప్రధానమంత్రి సందర్శించని దేశాలను, సైతం మోదీ సందర్శించారు. దీని కారణంగా ఆయా దేశాల్లో భారత్‌పై ఉన్న వైఖరిలో మార్పును తీసుకురాగలిగారు. భారతదేశంతో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలనే ఆలోచన, ఆకర్షణ వారిలో కలిగింపజేశారు. దీని కారణంగా ప్రపంచ దేశాల్లో భారతదేశానికి మద్దతు పెరుగుతోంది. సార్క్ దేశాల్లో పెద్ద దేశమైన భారత్, సార్క్ సాటిలైట్‌ను అంతరిక్షంలోకి పంపి సభ్య దేశాలకు విద్య, ఆరోగ్య, కమ్యూనికేషన్ల రంగంలోకి ప్రయోజనాలను అందించింది. పాకిస్థాన్ మినహా అన్ని దేశాలు ఇందులో పాలుపంచుకున్నాయి. పాకిస్థాన్ దీనితో వేరుపడ్డాక నేపాల్, భూటాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్‌తో మన దేశ సంబంధాలు మరింత బలోపేతమయ్యాయి.

స్వచ్ఛ భారత్ అభియాన్, విద్యుత్ రంగ సంస్కరణలు, మరుగుదొడ్ల నిర్మాణం ఇలా అనేక అంశాలపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు రిపోర్టులు ఇస్తోంది. ఎక్కడ ఎన్ని టాయిలెట్లు

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు. – బార్కం

# కోచ్చి మెట్రో ప్రారంభించిన మోదీ

జూన్ 17న కోచ్చి తొలి మెట్రో రైలు మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేరళ గవర్నర్ పి.సదాశివం, కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు, ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్, ఇతర ప్రముఖులు ప్రధానితో కలిసి మెట్రో రైలులో ప్రయాణించారు. మెట్రోమ్యాన్ శ్రీధరన్ కూడా ప్రధానితో పాటు పలరివట్టొం నుంచి పత్తడిప్పళం దాకా ప్రయాణించారు. ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని మలయాళంలో ప్రారంభించారు. "అరేబియా సముద్రతీరంలో ఉన్న కోచ్చి సుగంధ ద్రవ్యాల వాణిజ్య కేంద్రం. ఇప్పుడు ఇది కేరళ వాణిజ్య కేంద్రం. అంతర్జాతీయ, స్వదేశీ పర్యాటకులలో కోచ్చి ప్రథమ స్థానంలో ఉంది. అందువల్ల కోచ్చిలో మెట్రో రైలు ఏర్పాటు కావాల్సిందే" అని మోదీ అన్నారు. కేరళ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం చెరి సగం ఖర్చు భరించి ఈ మెట్రో రైలు మార్గాన్ని నిర్మించాయి. కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు రూ. 2000 కోట్లు విడుదల చేసింది.



మోదీ ప్రారంభించిన మొదటి దశ రైలు మార్గం అలువ నుంచి పలరివట్టం వరకు ఉంది. ఈ రైలు మార్గం 13.26 కిలోమీటర్లు, 11 స్టేషన్లు ఉన్నాయి. ఈ రైలు మార్గాన్ని ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేశారని మోదీ చెప్పారు. కోచ్చి మెట్రో రైలు నగరంలోని మొత్తం ప్రజా రవాణా వ్యవస్థను కలుపుతుంది. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మెట్రో రైలు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ రైలు పెట్టెలు 'మేక్ ఇన్ ఇండియా'కు అనుగుణంగా ఉన్నాయని ప్రధాని అన్నారు. ముఖ్యమంత్రి విజయన్ ప్రధానికి కొయ్యతో చేసిన మెట్రో రైలు నమూనా బహూకరించారు. "గత మూడు సంవత్సరాల నుంచి నా ప్రభుత్వం దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తోంది. రైల్వేలు, రోడ్లు, విద్యుత్తు మొదలైన వాటికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రగతి సమావేశంలో నేను రూ. 8 లక్షల కోట్ల విలువ చేసే 175 పథకాలను సమీక్షించాను. ఉన్న అడ్డంకులను అధిగమిస్తున్నాం. ఇప్పుడు తర్వాతి మౌలిక సదుపాయాల మీద దృష్టి పెడుతున్నాం. డిజిటల్, గ్యాస్ లాంటి వాటికి ప్రాధాన్యం ఇస్తున్నాం." అని మోదీ చెప్పారు. నగరాల్లో ప్రజా రవాణా మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మోదీ అన్నారు. మౌలిక సదుపాయాల రంగంలో విదేశీ పెట్టుబడిని ఆహ్వానిస్తున్నామని ఆయన అన్నారు. దేశంలోని 50 నగరాల్లో మెట్రోరైలు సదుపాయాన్ని ఏర్పాటవుతుందని ఆయన తెలియజేశారు. రూ. 5,180 కోట్లు ఖర్చు అయ్యే కోచ్చి మెట్రో రైలు మార్గాన్ని నాలుగు ఏళ్ల రికార్డు సమయంలో పూర్తి చేశారు. జూన్ 19 నుంచి ఈ మెటో రైలు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. మెట్రో రైలు మార్గానికి 2012లో శంకుస్థాపన చేస్తే ఆ మరుసటి సంవత్సరం పని ప్రారంభమైంది. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు వేగం పుంజుకున్నాయి.

–జనసందేశ్ ప్రతినిధి

నిర్మించారు, ఎన్ని శుభ్రంగా ఉంచారో... లాంటి అంశాలను సైతం పారదర్శకంగా అందరి ముందుపెడుతోంది. ఇలా ప్రతి అంశాల్లో సుహృద్భావ పోటీని నెలకొల్పింది. ఈ పరిస్థితి గతంలో ఏ ప్రభుత్వంలోనూ చూడలేదు. ప్రభుత్వంలో అవినీతి నిర్మూలన ఇక సాధ్యం కాదనే నిశ్చిత అభిప్రాయం ప్రజల్లో ఉండేది. కానీ గడిచిన మూడేళ్లలో తీసుకువచ్చిన పారదర్శకత కారణంగా మోదీ ప్రభుత్వం ఆ అభిప్రాయాన్ని తుడిచేయగలిగింది. దేశ, పౌరుల భద్రతకు సంబంధించిన అంశాల్లో రాజకీయానికి తావు లేకుండా భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించింది. నక్సలిజాన్ని, ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు గట్టి చర్యలు తీసుకుంది. సైనికులు, పోలీసుల నైతిక స్థైర్యాన్ని పెంచేందుకు ప్రభుత్వ విధానాలు, వ్యవహారాల్లోనూ అనేక మార్పులు తీసుకువచ్చింది.

సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం జవాబుదారీ ప్రభుత్వంగా అవతరించింది. ట్విట్టర్‌లో వస్తున్న విజ్ఞప్తులకు తక్షణమే నరేంద్రమోదీ, సుష్మాస్వరాజ్, సురేష్ ప్రభు సహా అనేకమంది మంత్రులు స్పందిస్తున్నారు. ఇలాంటి ఉదాహరణలు అనేకం. రైల్వే నుంచి మొదలుకుని మిడిల్ ఈస్ట్ వరకు, అత్యవసరాలు నుంచి నిత్యావసరాల వరకు మోదీ ప్రభుత్వం సున్నితంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోంది. సమస్యల పరిష్కారంలో ఐటీని ముమ్ముందు మరింత ఎక్కువ ఉపయోగించుకుని ప్రజలకు అత్యుత్తమ సుపరిపాలన అందించనుంది. ■



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. – గాంధీ

విశ్లేషణ



# డ్రగ్స్ డెన్‌గా హైదరాబాద్

• కృష్ణ చైతన్య

హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మారుస్తామని, అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఆకాశ మార్గాలతో ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తామని... నిత్యం ప్రజలను కలల ప్రపంచంలో ముంచెత్తుతున్న కె.చంద్రశేఖర రావు ప్రభుత్వం ఆ దిశలో ఒక్కడుగు కూడా ముందుకు వేయలేకపోతోంది. పోలీసులకు దేశంలో మరెక్కడా లేనన్ని అత్యాధునిక వాహనాలు, సదుపాయాలు కల్పించి హైదరాబాద్‌ను నేరరహిత నగరంగా చేస్తున్నామని సీఎం కేసీఆర్ అయితే చెప్తున్నారు కానీ భాగ్యనగరం ఉగ్రవాదం, ప్రమాదకరమైన మాదకద్రవ్యాలకు కేంద్రస్థానంగా మారింది. ముఖ్యంగా కార్పొరేట్ విద్యాసంస్థలు, ఐటి కంపెనీలు, సంపన్నులను లక్ష్యంగా చేసుకొని మాదకద్రవ్యాలను సరఫరా చేయడం సాధారణమైన విషయంగా మారింది. ఆఫ్రికా దేశాల నుండి వచ్చిన యువకులు ఇటువంటి వ్యాపారంలో కీలక సూత్రధారులుగా వ్యవహరిస్తూ అప్పుడప్పుడు పట్టుబడుతూనే ఉన్నారు. అయినా ఈ సమస్య పట్ల రాష్ట్ర ప్రభుత్వం గానీ, పోలీస్ యంత్రాంగం గానీ దృష్టి సారించినట్టు కనిపించడం లేదు.

తాజాగా సంపన్నుల పిల్లలు చదివే కార్పొరేట్ స్కూల్స్‌లో చికాగో నుండి తెప్పించిన మాదక ద్రవ్యాలను అమ్ముతూ, వారిని డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్న ఒక ఘరానా ముఠా గుట్టు రట్టు కావడం ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న హైజెనిక్ డ్రగ్స్ విక్రేతల ముఠాను ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్ట్ చేసి, రూ.20 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ అందించిన వివరాల ప్రకారం సికింద్రాబాద్‌కు చెందిన నర్సనాస్, అబ్దుల్ వాహిద్, అబ్దుల్ ఖుద్దూస్ మరో ఇద్దరు కలిసి ముఠాగా ఏర్పడి లైసర్జిక్ యాసిడ్ డైథైలమైడ్ (ఎల్ఎస్‌డీ), మిథలీన్ డయాక్సీ మెథంఫెటమైన్ (ఎండీఎంఏ) అనే రెండు రకాల అత్యంత ఖరీదైన మత్తు పదార్థాలను నిషేధిత వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని కొరియర్ ద్వారా హైదారాబాద్‌కు తెప్పించుకుంటున్నారు. చికాగో నుంచి ఈ డ్రగ్స్‌ను విమానాల్లో తీసుకువచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. హైదరాబాద్‌లోని సంపన్న వర్గాలు, సినిమా రంగం, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, కాలేజీ యువత, ఎంఎన్‌సీ కంపెనీల ఉన్నతోద్యోగులను టార్గెట్‌గా వారికి ఈ డ్రగ్స్‌ను గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు.

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బోయిన్‌పల్లిలో దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకొని రూ.20 లక్షలు విలువ చేసే 700 ఎల్ఎస్‌డీ డాట్స్, 35 గ్రాముల ఎండీఎంఎస్ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. పట్టుబడిన ముగ్గురూ ఎంఎన్‌సీ కంపెనీల్లో పని చేస్తున్నవారే కావడం గమనార్హం. ఈ ముఠా సినీ రంగం, వివిధ రంగాలలో ప్రముఖులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. వారి సంఖ్య వందలలోనే ఉండే అవకాశం ఉంది. నిందితుల వద్ద దొరికిన మొబైల్ ఫోన్లలో ఉన్న వివరాల ఆధారంగా మరింత సమాచారం తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఎల్ఎస్‌డీ డ్రగ్‌ను వినియోగించినట్లైతే దాదాపు 10 నుంచి 12 గంటల వరకు గాల్లో తేలిపోతారు. ఎల్ఎస్‌డీ అనే డ్రగ్ ఒక మిల్లీ యూనిట్‌ను (పేపర్ రూపంలో ఉంటుంది) వేసుకున్నట్లైతే దాదాపు అరగంట తర్వాత తన పని ప్రారంభిస్తుంది. మత్తులోకి తీసుకెళ్లి ఏం చేస్తున్నామో తెలియని అయోమయానికి గురి చేస్తుంది. ఏదైనా చేయగల ధైర్యాన్ని తెచ్చిపెడుతుంది. ఈ డ్రగ్స్ టాబ్లెట్లు, ద్రవ రూపంలో కూడా లభిస్తాయి. దీని ధర ఒక్కో మిల్లీ యూనిట్‌కు రూ.5 వేల వరకు ఉంటుంది.

హైదరాబాద్‌ను నేరరహిత నగరంగా చేస్తున్నామని సీఎం కేసీఆర్ అయితే చెప్తున్నారు కానీ భాగ్యనగరం ఉగ్రవాదం, ప్రమాదకరమైన మాదకద్రవ్యాలకు కేంద్రస్థానంగా మారింది. ముఖ్యంగా కార్పొరేట్ విద్యాసంస్థలు, ఐటి కంపెనీలు, సంపన్నులను లక్ష్యంగా చేసుకొని మాదకద్రవ్యాలను సరఫరా చేయడం సాధారణమైన విషయంగా మారింది.అయినా ఈ సమస్య పట్ల రాష్ట్ర ప్రభుత్వం గానీ, పోలీస్ యంత్రాంగం గానీ దృష్టి సారించినట్టు కనిపించడం లేదు.

ఎండీఎంఏ డ్రగ్‌తో మానసిక తీవ్ర ప్రేరణ, సెక్స్ భావోద్వేగం వంటివి ప్రధానంగా ప్రభావం చూపుతాయి. ఈ డ్రగ్‌ను తీసుకున్నట్లైతే 30 నుంచి 45 నిమిషాల్లో మత్తులోకి జారుకుంటారు. తర్వాత డ్రగ్‌కు ఉన్న లక్షణాల ప్రకారం వ్యక్తి ప్రవర్తిస్తుంటాడు. ఈ మత్తు ప్రభావం 6 గంటల వరకు ఉంటుంది. దీని ధర ఒక్కో మిల్లీ యూనిట్‌కు రూ.5 వేల వరకు ఉంటుంది. ఇంతటి ప్రమాదకర డ్రగ్స్‌ను భారీ ధరకు అమ్మగలుగుతున్నారు అంటే పలుకుబడి గలిగిన వర్గాల అండదండలు లేకుండా నేరస్థులు తమ కార్యకలాపాలను కొనసాగించే అవకాశం ఉండదు. వారికి పోలీసుల్లోనే కీలక వ్యక్తుల నుండి సహకారం లభించే అవకాశం ఉంది. నగరంలో ఇటువంటి ముఠాలు భారీ సంఖ్యలో ఉండే అవకాశం ఉంది. యథేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. అడపా దడపా ఒకరిద్దరు పట్టుబడినా పెద్దగా ప్రయోజనం ఉండదు.

అధికార యంత్రాంగం నుండి లభిస్తున్న మద్దతుకు అడ్డుకట్ట వేయకుంటే ఈ ముఠాలను కట్టడి చేయడం కష్టతరమవుతుంది. ఆ అధికారులకు రాజకీయ నాయకత్వం అండదండలున్నాయనడం బహిరంగ రహస్యం. విదేశాల నుండి నేరుగా విమానాల్లోనే హైదరాబాద్‌కు మాదక ద్రవ్యాలను తెప్పించి అమ్ముతున్నారంటే ఎంత బహిరంగంగా వీరు కార్యకలాపాలు సాగిస్తున్నారో అర్థం అవుతుంది.

సంఎన్నుల పిల్లలు చదువుకునే పాఠశాలలు, కాలేజీలపైనే గురిపెడుతున్నారు. టార్గెట్‌గా ఎంచుకోవడానికి ముందు విద్యార్థుల కదలికలు, వ్యవహారశైలిని పూర్తిగా పరిశీలించిన తర్వాతే వారికి డ్రగ్స్‌ను ఈ ముఠా అలవాటు చేస్తుంది. ముక్కుపచ్చలారని వయస్సులో ఇటువంటి ప్రమాదకర అలవాట్లకు గురి కావడం ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా ఉండాలి. అక్రమ ఆయుధాలు, ఉగ్రవాదుల స్థావరాలు, నకిలీ కరెన్సీకి మాదక ద్రవ్యాలకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇటువంటి ప్రమాదకర శక్తుల ఆట కట్టించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిఘా వ్యవస్థను అభివృద్ధి చేయాల్సి ఉంది. ■

అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. – బైరన్



వర్తమానం

# వ్యవసాయంపై కేసీఆర్ కపట ప్రేమ

• ప్రవీణ్

మూడేళ్లుగా వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేసిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు ఇప్పుడు అకస్మాత్తుగా ప్రేమ ఒలక బోస్తున్నారు. ఈ రంగంలో కీలక మార్పులు చేస్తున్నట్లు తరచూ ప్రకటిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన ఇన్‌పుట్ సబ్సిడీని కూడా రైతులకు పంపిణీ చేయని ప్రభుత్వం, కేంద్రం సహాయం అందించడానికి సిద్ధపడినా మిర్చి రైతులను ఆదుకోవడానికి మనసొప్పని ప్రభుత్వం ఇప్పుడు వ్యవసాయరంగానికి భారీగా నిధులు పెంచుతామని చెబుతున్నారు.

ప్రభుత్వానికి వ్యవసాయాన్ని మించిన ప్రాధాన్యం మరేదీ లేదంటూ.. వచ్చే సంవత్సరం వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాలలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నారు. కేసీఆర్‌కు ఇప్పుడు అకస్మాత్తుగా ఈ ఆలోచన రావడం సంతోషదాయకం. అయితే భారీ పథకాలు ప్రకటించడమే గాని బడ్జెట్‌లో అందుకు అవసరమైన నిధులను కేటాయించే అలవాటు కేసీఆర్‌కు లేదు. కేంద్రం నుండి నిధులు వస్తే గాని.. ఆర్థిక సంస్థలు అప్పులు ఇస్తే గాని వాటిని అమలు పరచరు.

రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల ఎకరాలకు ఒకటి చొప్పున 2500 క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నామని.. ప్రతి క్లస్టర్‌లో రైతులు ఎప్పటికప్పుడు సమావేశం కావడానికి వీలుగా రైతు వేదికలు నిర్మిస్తామని తెలిపారు. అవసరమైన పంటలు పండించే.. మార్కెట్ సమస్యలు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడకుండా చూడడం కేసీఆర్ అభిమతం. అయితే గత సంవత్సరం ముఖ్యమంత్రి మాటలు నమ్మి మిర్చి, మొక్కజొన్న వంటి పంటలను ఎక్కువగా వేసి.. ఈ సంవత్సరం ధర లేక, కొనే వారు లేక రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు తెలిసినవే. ఆ రైతులను ఆదుకోవడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. పైగా ధర అడిగిన రైతులను అరెస్ట్ చేయడం, వారికి బేడీలు వేసి తిప్పడం చూసాం. ఖమ్మంలో ధర కావాలని మార్కెట్ యార్డ్ దగ్గర ఆందోళనకు దిగిన వారంతా రైతులు కారని, ప్రతిపక్షాలు రెచ్చగొట్టి పంపిన ఆయా పార్టీల కార్యకర్తలని మంత్రులు నీలాపనిందలు వేశారు. కానీ పోలీసులు అక్రమ కేసులలో ఇరికించిన వారిలో గాని.. అరెస్టైన వారిలో గాని ఎవరైనా రైతులు కానివారున్నారా?

గ్రామాలలో రైతులు నిరంతరం కలుసుకొని వ్యవసాయ సంబంధ చర్చలు నిర్వహించుకొనే ఏర్పాట్లు చేస్తానని, వ్యవసాయంలో ఉత్పాదకత పెంచేందుకు అనుసరించాల్సిన ఆధునిక, శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానని కేసీఆర్ చెబుతున్నారు. అందుకు తగిన యంత్రాంగం ప్రభుత్వం వద్ద ఉన్నదా? వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడొంతుల పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. వ్యవసాయ విస్తరణ సిబ్బంది వ్యవస్థను దశాబ్దాల క్రితమే ఆనవాలు లేకుండా చేశారు. రాష్ట్రంలో మూడింట రెండొంతుల మంది ఆధారపడిన వ్యవసాయ రంగం మరింత విస్తరించడం కోసం వ్యవసాయశాఖను పునర్వ్యవస్థీకరించాలని, అవసరమైతే రిటైర్డ్ వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సేవలు కూడా ఉపయోగించు కొంటామని అంటున్నారు.

తెలంగాణ ఏర్పాటు కాగానే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నికల సమయంలో చెప్పుకొచ్చిన కేసీఆర్ అధికారం లోకి వచ్చిన తరువాత మొక్కుబడిగా నియామకాలు జరుపుతున్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధిపై ముఖ్యమంత్రి మాటలకే పరిమితం అవుతున్నారు. మూడేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభ పరిస్థితులకు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్న రైతుల ఆత్మహత్యలే నిదర్శనం. సుమారు మూడు వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇటువంటి వారికి భరోసా కల్పించే విధంగా ఈ ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయకపోవడం స్పష్టమవుతున్నది. ప్రభుత్వం అమలు చేసిన వ్యవసాయ రుణాల రద్దు ఒక ప్రవాసనంగా మారింది. రైతులకు రుణభారం నుండి ఈ చర్య విముక్తి గావించలేక పోయింది. వారికి తాజాగా రుణాలు లభించేటట్లు చేయలేక పోయింది. ప్రభుత్వం ఆదేశించినా బ్యాంక్‌లు రుణాలపై వడ్డీలను రద్దు చేయడం లేదని స్వయంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం.

రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టకపోగా కేంద్రం సహాయం అందిస్తున్న పథకాలనూ అమలు చేసే ప్రయత్నం చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు పంటల బీమా ప్రయోజనాలు కల్పించడంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే అందుకు ప్రత్యక్ష తార్కాణం. ఎకరా వరికి రైతులు 2 శాతం ప్రీమియం చెల్లిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేరీ మూడు శాతం ప్రీమియం చెల్లించడం ద్వారా రైతులకు పంటల బీమా లభిస్తోంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు వాటా చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు రైతులకు చేరకుండా అడ్డుకోవడం జరుగు తున్నది. ఫసల్ బీమా యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అసూయతోనే కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని రైతులకు చేరనివ్వడం లేదని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ ఆరోపించారు.

నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో దళారుల బారిన పడి మోసపోతున్న రైతులను ఆదుకోవడానికి ఏమీ చేయడం లేదు. కల్తీ విత్తనాలు, ఎరువుల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని, విజిలెన్స్ దాడులు పెంచాలని, కల్తీ చేసే వారి అంతు చూడాలని ముఖ్యమంత్రి హెచ్చరికలు చేయడమే గాని సూత్రధారులను కట్టడి చేసే ప్రయత్నం జరగడం లేదు. కల్తీ విత్తనాల రాకెట్‌లో కొంత మంది వ్యవసాయాధికారులు కూడా భాగస్వాములుగా ఉన్నారని స్వయంగా కేసీఆర్ అంగీకరించారు. అయితే వీరి వెనుకున్న రాజకీయ అండ గురించి మాట్లాడటం లేదు. రాజకీయ అండతోనే విత్తనాల కంపెనీలు తమ కార్యకలాపాలను నిస్సిగ్గుగా కొనసాగించ గలుగుతున్నాయి. కల్తీ విత్తనాల అమ్మకానికి ఆయా కంపెనీల యజమానులు బాధ్యులుగా చేస్తూ, పట్టుబడితే వెంటనే వారిని అరెస్ట్ చేసేలా కఠిన నిబంధనలతో విత్తన చట్టాన్ని తీసుకురావడం లేదు. ప్రభుత్వంలో ఉన్న పెద్దల అండదండల తోనే ఇటువంటి రాకెట్‌లు మనుగడ సాగించగలగడం అందరికి తెలిసినదే. బాధ్యుల పై పీడీ చట్టాన్ని వర్తింప చేస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి ఒక్క కంపెనీ యజమానినైనా ఆ విధంగా అరెస్ట్ చేశారా? ■



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు ఫూలే

వర్తమానం

# ఎమర్జెన్సీ చరిత్రను కాంగ్రెస్ తొక్కిపెట్టింది

ఎమర్జెన్సీ దుష్ఫలితాలు, రాజ్యాంగ దుర్వినియోగాన్ని భావితరాలకు తెలిపేందుకు పాఠ్యాంశంగా చేర్చాలని కేంద్ర మంత్రి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. ఎమర్జెన్సీని చీకటిరోజుగా అభివర్ణిస్తూ ప్రజాస్వామిక భారతదేశంలో ఎమర్జెన్సీని మించిన చెడు నిర్ణయం లేదన్నారు. ఇలాంటి తప్పుడు నిర్ణయాలు, వాటి ఫలితాలు భావితరాలకు తెలియాల్సిన అవసరముందన్నారు. జూన్ 25న హైదరాబాద్‌లో ఎమెర్జెన్సీపై జరిగిన సదస్సులో మాట్లాడుతూ.. అప్రజాస్వామిక, నియంతృత్వ నిర్ణయానికి 1977లోనే కాకుండా మొన్నటి ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ 'ఇందిరా ఈజ్ ఇండియా' నినాదాన్ని అందుకుందని మండిపడ్డారు. ఎమర్జెన్సీని వ్యతిరేకించిన పాతతరం కాంగ్రెస్ నేతలు, సోషలిస్టులు, ఆరెస్సెస్ ప్రముఖులు, జన్‌సంఘ్ నేతలు, కవులు, రచయితలు, విద్యార్థులను అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టి దమనకాండకు పాల్పడ్డారని ఆరోపించారు. ముషీరాబాద్ జైల్లో నక్సలైట్లను ఉరితీస్తే అదే జైల్లో ఉన్న తమకు వార్త తెలియకుండా పేపరుకు తారు పూసి ఇచ్చారన్నారు. కోర్టులు, పత్రికలు ఎమర్జెన్సీ సమయంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌ను నడిపిన రామ్‌నాథ్ గోయెంకా, సీఆర్ ఇరానీ, నిఖిల్ చక్రవర్తి లాంటి వారు రాజీ లేకుండా వ్యతిరేకించారని కొనియాడారు. సెన్సార్‌ను




అంగీకరించని పత్రికలను వెలువరించకుండా చేశారని, ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టారని, ప్రశ్నించిన సొంత పార్టీ నేతలనూ ఇందిరాగాంధీ వేధించారన్నారు. ఇందిరను ప్రధానిగా బలపర్చిన పాపానికి కామరాజ్‌నాడర్ లాంటి వారు తర్వాత బాధపడ్డారని తెలిపారు. ఎన్నికల గడువును ఐదేళ్ల నుంచి ఆరేళ్లకు పెంచారని, ఇలాంటి అవకాశమే ఉంటే పదవుల నుంచి ఎవరూ దిగరని పేర్కొన్నారు. కేంద్రంలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆ చీకటి రోజుల చరిత్రను మరుగున పడేసిందని ఆరోపించారు. అత్యయికస్థితిని నక్సలైట్లు వ్యతిరేకిస్తే సీపీఐ సమర్థించి ఇందిరా కమ్యూనిస్ట్‌గా మారిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పెల్లుబికిన ప్రజా నిరసనతో చివరికి ఇందిరా గాంధీ దిగొచ్చి ఎమెర్జెన్సీని ఎత్తేసిందని గుర్తు చేశారు. తన తల్లి తనను న్యాయవాదిగా చూడాలనుకుందని, అయితే ఎమెర్జెన్సీ కారణంగా రాజకీయాల్లో వచ్చానని వెంకయ్య నాయుడు తెలిపారు.

చెల్లింపు వార్తలు ప్రచురించే పత్రికలపై చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాలని, పదవిని త్యజించాకే పార్టీ మారాలని అప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందన్నారు. మోదీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక మతతత్వ పార్టీ అంటూ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ముస్లింలీగ్, ఎంఐఎంతో జట్టు కట్టిన కాంగ్రెస్ మతతత్వ పార్టీ కాదా అని వెంకయ్య నాయుడు ప్రశ్నించారు.

ఈ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి జవదేకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది ఇప్పటికీ ఎమర్జెన్సీ తరహా ఆలోచనా విధానమేనని విమర్శించారు. బ్రిటీష్ వారితో స్వాతంత్రం కోసం పోరాడినట్టే కాంగ్రెస్‌తో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేశామన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశాన్ని జైలుగా మార్చారని, మారువేషాల్లో తిరిగామని కేంద్ర కార్మిక మంత్రి దత్తాత్రేయ అన్నారు. ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతల రామచంద్రా రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బద్ధం బాల్ రెడ్డి, రాములు, బి.వెంకట్ రెడ్డి, కన్నె రమేశ్ యాదవ్, గౌతం రావు, పి.గోవర్ధన్ రెడ్డి, అరుణ జ్యోతి, ఉప్పల శారద, ఉమారాణి, ఎక్కాల నందు, బండారు సంతోష్ కుమార్, సూర్య ప్రకాశ్ సింగ్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి

## మల్లారెడ్డికి నివాళులు



జూన్ 16 బిజెపి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుక మల్లారెడ్డి మృతి చెందారు. జూన్ 24న కరీంనగర్‌లో జరిగిన మల్లారెడ్డి సంతాప సభలో బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి, సీనియర్ నేత నల్లు ఇంద్రసేనా రెడ్డితో పాటు బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం మల్లారెడ్డి చేసిన కృషిని నేతలు కొనియాడారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పని చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 106 పథకాల అమలులో ఎలాంటి దళారుల పాత్ర లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు జూన్ 24న సంగారెడ్డిలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో మోదీఫెస్ట్ ప్రచార కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జన్‌ధన్ ఖాతాలతో పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. గర్భిణులు, బాలింతలకు కేంద్ర ప్రభుత్వం రూ.ఆరు వేలు ఇస్తోందని.. ఈ పథకాన్ని టీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకంగా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. 52 లక్షల మంది ఎస్సీ, ఎస్టీల భూములకు యాజమాన్య హక్కు కల్పించామన్నారు. రహదారులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు.. విద్యుత్ లేని గ్రామాలకు విద్యుత్ కల్పించామన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి రామగుండం ఎరువుల తయారీ పరిశ్రమ మూత పడగా.. ప్రధాని మోదీ దాన్ని తెరిపించి.. మూడు వేల మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించారని పొగిడారు. గతంలో పంట నష్టం జరిగితే రైతులకు మెరుగైన పరిహారం అందించాలనే లక్ష్యంతో ఫసల్ బీమా యోజన పథకాన్ని



అమలు చేస్తున్నట్లు వివరించారు. మూడేళ్ల పాలనలో టీఆర్ఎస్ ఎన్నికల హామీలను విస్మరించిందని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కె. సత్యనారాయణ, టి.నందీశ్వర్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి శ్రీవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.జగన్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ నర్సింహ్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోచారం రాములు, అనంతరావు కులకర్ణి, నాయకులు అభిషేక్ గౌడ్, మందుల నాగరాజు, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారని బిజెపి జాతీయ కార్యదర్శి పి.మురళీధర్‌రావు అన్నారు. జూన్ 22న నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మోదీ ఫెస్ట్ కార్యక్రమంలో మురళీధర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుంచి ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేయడానికి దేశవ్యాప్తంగా మోదీ ఫెస్టు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఆయా శాఖలకు చెందిన ఉద్యోగులు వాటిని వివరిస్తారని పేర్కొన్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మోదీ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. దేశంలో అవినీతి నిర్మూలన సాధ్యం కాదనే తరుణంలో మోదీ నోట్ల రద్దును






ప్రకటించి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతాలుండాలనే లక్ష్యంతో జన్‌ధన్ యోజన్ కింద దేశంలో 28 కోట్ల ఖాతాలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో రైతుల పంట రుణాల కోసం రూ.30 వేల కోట్లు కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం 'సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్' అనే నినాదంతో ముందుకు సాగుతుందన్నారు. దేశం గర్వించే విధంగా ప్రధాని ప్రజల కోసం సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొస్తున్నారని జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ తెలిపారు. మోదీ చేస్తున్న అభివృద్ధిని ఇతర దేశాలు పరిశీలిస్తున్నాయని వివరించారు.

నగర, యువ మోర్చా నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శికి గజమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీడీ వెల్ఫేర్ ఫండ్ ఆల్‌ఇండియా వైస్ ఛైర్మన్ భూమారెడ్డి, అల్లాపూర్ శ్రీనివాస్, గీతారెడ్డి, సుధాకర్, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



నిరుత్సాహపడితే దైవం కూడా వ్యతిరేకిస్తుంది. - ఆచార్య చాణక్యుడు

వర్తమానం



# గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న టీఆర్ఎస్

సమైక్య రాష్ట్రంలో కంటే టిఆర్ఎస్ పాలనలోనే చేతివృత్తులు గుర్తింపునకు నోచుకోలేక విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడితే బీసీలకు, కుల వృత్తులకు గుర్తింపు వస్తుందని, వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధిలోకి వస్తాయన్న ఆశలు అడియాసలయ్యాయని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో జూలై 1న బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో గీత కార్మికుల సమస్యలపై జరిగిన సదస్సులో డా॥ కె.లక్ష్మణ్ ప్రసంగిస్తూ.... గీత కార్మికుల సమస్యలతో పాటు, కుల వృత్తులపై ఆధారపడిన వెనుకబడిన వర్గాల సంక్షేమాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తుందని విమర్శించారు.

బీసీ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో కుల వృత్తులను సైతం పక్కనపెట్టి సకల జనుల సమ్మెలో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో బీసీ వర్గాలను ఓటుబ్యాంకుగా వాడుకున్నాయని, తెలంగాణ ఏర్పడితే వారికి న్యాయం జరుగుతుందని భావించినా పెద్దగా ఒరిగిందేమీ లేదని అన్నారు. బీసీ వర్గాలలో ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతుందని, కన్నెర్ర చేస్తున్నారని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్, తాయిలాలు ఇచ్చి, రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని తెలిపారు. ఎంబీసీ వర్గాలకు వెయ్యి కోట్లు కేటాయిస్తున్నామంటోన్న ప్రభుత్వం ఎంబిసిలు ఎవరో చెప్పడం లేదని మండిపడ్డారు.

ఒక ప్రాంతమంటూ లేకుండా బతుకుదెరువుకోసం దేశమంతా తిరుగుతున్న సంచార జాతులను గుర్తించడం లేదని లక్ష్మణ్ అన్నారు. ఎంబిసి జాబితా గురించి శాసనసభలో ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే జవాబులేదని చెప్పారు. 17 ఫెడరేషన్లను 11 ఫెడరేషన్లుగా కుదించారని, కొంతమంది చైర్మన్లను నియమించినా, వారికి కుర్చీ, ఫెడరేషన్‌కు ఒక్క రూపాయి బడ్జెట్ లేదని నిప్పులు చెరిగారు. బీసీ సబ్‌ప్లాన్ ఊసే రాష్ట్ర ప్రభుత్వం ఎత్తడం లేదని అన్నారు. కల్తీ పేరుతో చీప్ లిక్కర్ లాబీకి తలొగ్గిన టీఆర్ఎస్ ప్రభుత్వం గీత కార్మికులను అన్యాయం చేయాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. కల్లులోని నీరాను ప్రోత్సహించి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముందని అభిప్రాయబడ్డారు. రియల్‌ఎస్టేట్ పేరుతో అనేక ప్రాంతాలలో ఈత, తాటి చెట్లను నేలమట్టం చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, గీత వృత్తిని కాపాడు కోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రతి గ్రామంలో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నా, గత 3 సంవత్సరాలలో ఒక్క గీత సొసైటీకైనా ఐదు ఎకరాల భూమి కేటాయించిన దాఖలాలు ఎక్కడా లేవని మండిపడ్డారు. నీరా అమ్మకాల విక్రయాలకు ప్రోత్సహించడం లేదని అన్నారు.

తాటి, ఈత చెట్లను ఎక్కే వారికి ఆధునాతమైన యంత్రాలను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ నుంచి కల్లును మినహాయించి తక్షణమే కల్లు గీత ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని, కల్లు గీత సమగ్ర చట్టం తీసుకురావాలని, జివో నెం. 53 ప్రకారం గీత కార్మికులకు అందించే ప్రమాద పరిహారం రూ. 5 లక్షలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి అమలు చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన గీత కార్మికుల కుటుంబంలో అర్హులైన సంతానానికి ప్రభుత్వ ఉద్యోగం, మోడల్ స్కూల్ ఆడ్మిషన్ ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు రూ.2500 కోట్ల నిధిని కేటాయించి గీత వృత్తిదారులకు, నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. గిరిజన ప్రాంతాలలో రద్దయిన సొసైటీ, టిఎఫ్‌టీలను పునరుద్ధరించి గౌడ్‌లకు ఎస్టీ సర్టిఫికెట్లు అందజేయాలని సూచించారు.

బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఒక

**గమనిక**

**జూలై 22, 23 తేదీలలో**

**వరంగల్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు**

ఎస్సీ మేధావిని రాష్ట్రపతి అభ్యర్థిగా నిర్ణయించిందని, ఒక బీసీని ప్రధానమంత్రిని చేసిందని లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్‌లో వంశపారంపర్య, కుటుంబ పాలనేతప్ప, ప్రజాస్వామ్యం ఉండదని విమర్శించారు. పరిపాలనలో, పార్టీ అధ్యక్ష స్థానాల్లో కూడా కుటుంబాలకు చెందిన వారు మాత్రమే ఉంటారని ఎద్దేవా చేశారు. బిజెపిలో కులంతో సంబంధం లేకుండా ఎవరైనా అధ్యక్షులు కాగలుగుతారని స్పష్టం చేశారు. బిజెపి అన్ని వర్గాలకు రాజకీయంగా గుర్తింపు ఇస్తుందని అన్నారు. ప్రజాస్వామిక, సామాజిక తెలంగాణ రావాలంటే రాష్ట్రంలో బిజెపి బలపడాలని, ఈ వర్గాల అభ్యున్నతి బిజెపితోనే సాధ్యమవుతుందని తేల్చి చెప్పారు. గీత కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి రాజకీయ పోరాటానికి బిజెపి అండగా నిలుస్తుందని, బీసీల హక్కుల సాధన కోసం బిజెపి రాజీలేని పోరాటం చేస్తుందని డా॥ లక్ష్మణ్ తెలిపారు.

### గీత కార్మికులకు నైపుణ్య శిక్షణ

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ ప్రసంగిస్తూ... బంగారు తెలంగాణలో గీత కార్మికుల జీవితాలు బాగుపడుతాయని తెలంగాణ ఉద్యమంలో ముందుండి పనిచేశాంనీ, కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టంలేదని విమర్శించారు. నీరా పరిశ్రమ అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. చెట్లేక్కి వారిని గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి, వారికి సామాజిక భద్రత కల్పిస్తుందన్నారు. వృత్తి నైపుణ్యంలో మెలకువలు నేర్పించి, ఐటిఐలో చేర్పించి సర్టిఫికెట్లు ఇస్తుందన్నారు. దేశంలో సమూల మార్పులు తీసుకురావడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రాజ్యాంగబద్ధమైన కమిషన్‌ను బీసీలకు వర్తింపజేయడం గొప్పవరమని దత్తాత్రేయ స్పష్టం చేశారు.

ఈ సదస్సులో బిజెపి హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఓబిసి మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ డా॥ కాసం వెంకటేశ్వర్లు, మాజీ శాసనసభ్యుడు నందీశ్వర్ గౌడ్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, బిజెపి తెలంగాణ అభివృద్ధి కమిటీ చైర్మన్ డా॥ వి.మురళీధర్ గౌడ్, తెలంగాణ విమోచన కమిటీ రాష్ట్ర కన్వీనర్ సిహెచ్. స్వామిగౌడ్, జాతీయ చైల్డ్‌లేబర్ వేల్ఫేర్ వైస్ చైర్మన్ బి. వెంకట్ రెడ్డితో వెయ్యిమందికి పైగా గీత కార్మికులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

## రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలకు సిద్ధం కావాలి!



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దీనికి రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥ కె. లక్ష్మణ్ దుమ్మెత్తి పోశారు. జూన్ 29న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వివిధ మోర్చాల రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ఇందుకు అన్ని మోర్చాలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో యువకులు ఉద్యోగాలకై ఎదురు చూస్తున్నారని, 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, సీఎం కేసీఆర్ నిరుద్యోగులను నిరాశ పర్చారని విమర్శించారు. ఈ ప్రభుత్వ అసంబద్ధ విధానాల వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మహిళలు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకోసం ఎదురు చూస్తున్నారని, దళితులు మూడెకరాల భూమి కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చకపోవడం వల్ల గిరిజనులు నిరాశతో ఉన్నారని, యువ మోర్చా, కిసాన్ మోర్చా, మహిళా మోర్చా, ఎస్సీ మోర్చా, ఎస్టీ మోర్చా, ఓబిసి మోర్చా, మైనారిటీ మోర్చాలు ప్రజా ఉద్యమాలు చేపట్టాని డా॥ లక్ష్మణ్ పిలుపునిచ్చారు.



## బిజెపిలో చేరికలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ధరణి రెడ్డితోపాటు 50 మందికిపైగా మహిళలు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ సమక్షంలో జూన్ 26న బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆకుల విజయ మాట్లాడుతూ... బిజెపి నేతృత్వంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. 'భేటి బచావ్ – భేటీ పఢావ్', 'సుకన్య సమృద్ధి యోజన' లాంటి అనేక సంక్షేమ పథకాలు మహిళల అభ్యున్నతికి దోహదపడుతున్నవని తెలిపారు. అవినీతిరహిత పరిపాలన అందించిన ఘనత మోదీదేనని అన్నారు. మహిళలు, యువత బిజెపివైపు చూస్తున్నారని, 2019లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆకుల విజయ విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, యమునా పాఠక్, పవిత్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నాగ పరిమళ, యువమోర్చా నాయకుడు భరత్ సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది. – షేక్స్పియర్